జాతీయ తెలుగు దినపత్రిక


# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 91 విశాఖపట్నం గురువారం 08 డిసెంబరు 2022 8 పేజీలు వెల : 5.00




# బీసీలంటే వెన్నెముక కులాలు: జగన్



విజయవాడ : విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో వైసిపి ఆధ్వర్యంలో జయహో బీసీ మహాసభను బుధవారం నిర్వహించారు. 80 వేలకుపైగా మంది బీసీ నేతలకు వైసిపి ఆహ్వానం అందింది. వేదిక పై 182 మందికి చోటు కల్పించారు. సభను ఉద్దేశించి బీసీ మంత్రులు, ఎంపీలు, అసెంబ్లీ స్పీకర్, పార్టీ బీసీ వింగ్ అధ్యక్షుడు, జిల్లాల బీసీల అధ్యక్షులు ప్రసంగించారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్ ఈరోజు మధ్యాహ్నం బీసీ మహాసభ ప్రాంగణానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మాట్లాడుతూ ... నాగరికతకు పట్టుకొమ్మలు బీసీలు అని అభివర్ణించారు. బీసీలందరికీ పేరుపేరునా కఅతజ్ఞతలు తెలిపారు. బీసీలంటే బ్యాక్‌వర్డ్ క్లాసులు కాదని.. బ్యాక్‌బోన్ క్లాసులు అని, వెనుకబాటు కులాలు కాదని.. వెన్నెముక కులాలు అని చాటిచెప్పే అడుగులు ఈ మూడున్న రేళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పడుతున్నాయన్నారు. బీసీ అంటే శ్రమ.. బీసీ అంటే పరిశ్రమ అని సిఎం జగన్ పేర్కొన్నారు. ఈ దేశ సంస్కఅతికి, సంప్రదాయానికి ఉన్నంత చరిత్ర బీసీలకు ఉందని అన్నారు. పారిశ్రామిక విప్లవం బీసీలను వెనక్కి నెట్టిందని, ఆధునిక విద్య బీసీలను వెనకబాటుకు గురి చేసిందని చెప్పారు. బీసీలంటే వెనుకబడిన కులాలు కాదు.. వెన్నెముక కులాలు చేస్తానని తాను చెప్పానని.. నేడు రాజ్యాధికారంలో వారిని భాగస్వాముల్ని చేశానని జగన్ గుర్తు చేశారు. బీసీ కులాలన్నింటికీ మేలు చేస్తామని పాదయాత్రలో తాను చెప్పానని.. రాజ్యాధికారంలో బీసీలను భాగస్వామ్యం చేశామని తెలిపారు. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతీ హామీని తాము అమలు చేశామన్నారు. దేశంలోనే తొలిసారిగా శాశ్వత బీసీ కమిషన్ తెచ్చామని సిఎం తెలిపారు. నామినేటెడ్ పదవులు, పనుల్లో 50 శాతం రిజర్వేషన్లు తీసుకొచ్చామన్నారు. మరోవైపు అమ్మ ఒడి, వైఎస్ఆర్ చేయూత పథకాల ద్వారా ఆదుకుంటున్నామని అన్నారు. చిరువ్యాపారులకు తోడుగా ఉండేందుకు జగనన్న చేదోడు పథకం తెచ్చామన్నారు. చేయూత పథకం కింద రూ. 14,110 కోట్లు అక్కాచెల్లెమ్మలకు ఇచ్చామన్నారు. తిరుమలలో సన్నిధి గొల్లలకు తలుపులు తెరిచే సంప్రదాయం కల్పించామని అన్నారు. బీసీలంటే ఇస్త్రీ పెట్టెలు, కుట్టు మిషన్లు, పనిముట్లు కాదు.. వెన్నెముక కులాలు అని మరోసారి ముఖ్యమంత్రి వైఎస్.జగన్ ఉద్ఘాటించారు.



## ఇప్పుడు బీసీలు గుర్తొచ్చారా...?: నారా లోకేష్

అమరావతి : అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్ల తరువాత బీసీలు గుర్తొచ్చారా అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జగన్ ను ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ప్రతికా ప్రకటనను విడుదల చేశారు. స్వాతంత్ర్యం వచ్చాక బీసీలకు ఏ ముఖ్యమంత్రీ చేయనంత అన్యాయం చేశారన్నారు. వెనకబడినతరగతుల వెన్నుముక విరిచేసిన జగన్ కు బీసీల పేరెత్తే అర్హత లేదన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు టిడిపి కల్పించిన 34శాతం రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గించినందుకు జగన్ బీసీలకు క్షమాపణ చెప్పాలని తెలిపారు. 2.70 కోట్ల మంది వెనకబడిన తరగతుల జనాభా సబ్ ప్లాన్ నిధులు మళ్లించి బీసీలకి చేసింది ద్రోహం కాదా అని ప్రశ్నించారు. ముఖ్య పదవులు తమ సామాజిక వర్గానికి ఇచ్చుకొని బీసీలకు చేసిన సామాజిక అన్యాయంపై బీసీ సభావేదిక నుంచి సమాధానం చెప్పాలన్నారు. బీసీ సోదరులకు ఉపాధికి ఊతమిచ్చిన ఆదరణ నిలిపేసినందుకా జయహో అని బీసీలు నినదించాలని ప్రశ్నించారు. బీసీ నేతల్ని, కార్యకర్తల్ని అంతమొందించిన జగన్ సర్కారు జయహో బీసీ సభ నిర్వహించడం సిగ్గుచేటన్నారు.

# నోట్ల రద్దుపై రికార్డులు సమర్పించండి

### కేంద్రం,ఆర్‌బీఐకి సుప్రీం ఆదేశాలు..



దిల్లీ: ఆరేళ్ల క్రితం నాటి నోట్ల రద్దు ను సవాల్ చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ ముగించింది.రూ.1000, రూ.500 నోట్లను రద్దు చేస్తూ 2016లో తీసుకున్న నిర్ణయానికి సంబంధించిన అన్ని రికార్డులను సమర్పించాలని కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ను ఆదేశించింది. అనంతరం ఈ పిటిషన్లపై తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది. దీనికి అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి స్పందిస్తూ.. సంబంధిత రికార్డులను సీల్డ్ కవర్‌లో సమర్పిస్తానని తెలిపారు.2016 నవంబరు 8న రూ.1000, రూ.500 నోట్లను రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో 58 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై జస్టిస్ ఎస్ఏ నజీర్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం కొంతకాలంగా విచారణ జరిపింది. అయితే నోట్ల రద్దు నిర్ణయంపై న్యాయ సమీక్ష అవసరం లేదని గత విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వాదించింది. "కేవలం నల్లధనం కోణంలోనే కాకుండా, విస్తృత కోణంలో నాటి నిర్ణయాన్ని చూడాలి. ఏదైనా పనిలో ఒక వ్యక్తి విఫలమైనంత మాత్రాన.. ఆయన ఉద్దేశం లోపభూయిష్టమైనదని చెప్పడం సరికాదు" అని కేంద్రం తరఫున ఏజీ పేర్కొన్నారు. ఈ పిటిషన్లపై వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్‌లో పెట్టింది.

# కాంగ్రెస్ నేతృత్వంలో వ్యూహాత్మక భేటి..

### పాల్గొని ఆశ్చర్యపరిచిన ఆప్, టీఎంసీ



న్యూఢిల్లీ: కాంగ్రెస్ నేతృత్వంలో జరిగిన ప్రతిపక్షాల వ్యూహాత్మక సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) కూడా పాల్గొన్నాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని పార్లమెంట్‌లో ఎదుర్కొనే చర్చల్లో భాగమై మిగతా పార్టీలను ఆశ్చర్యానికి గురిచేశాయి. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడైన మల్లిఖార్జున ఖర్గే, రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా కూడా కొనసాగుతున్నారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజా సమస్యలపై ఎండగట్టేందుకు తమతో కలిసి వచ్చే ప్రతిపక్ష పార్టీల సమావేశానికి ఆయన పిలుపునిచ్చారు. వామపక్ష పార్టీలతోపాటు రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ), నేషలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ), నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ), ఆర్ఎస్పీతోపాటు ఆప్, టీఎంసీ నేతలు కూడా హాజరయ్యారు. చాలా కాలంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతిపక్షాల సమావేశాలకు ఈ రెండు పార్టీలు దూరంగా ఉంటున్నాయి. అయితే కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన మల్లిఖార్జున ఖర్గే నిర్వహించిన ప్రతిపక్షాల భేటీలో ఆప్, టీఎంసీ నేతలు కూడా పాల్గొని ఆశ్చర్యపరిచారు. పార్లమెంట్ శీతాకాల సమావేశంలో ప్రతిపక్ష పార్టీలు అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సందర్భంగా చర్చించారు. కాగా, ప్రజాస్వామ్య చర్చలకు నిలయం పార్లమెంట్ అని మల్లిఖార్జున ఖర్గే తెలిపారు. ఈ నేపథ్యంలో భావసారూప్యత గల పార్టీలతో కలిసి ప్రజలకు సంబంధించిన అన్ని సమస్యలను సభల్లో గట్టిగా లేవనెత్తుతామని ట్వీట్ చేశారు. ప్రతిపక్షానికి మాట్లాడే అవకాశం ఎక్కువ ఇస్తామన్న ప్రధాని మోదీ, తన మాటను నిలబెట్టుకుంటారని తాము ఆశిస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. పార్లమెంట్‌లో జరిగే అన్ని చర్చలకు తాము సహకరిస్తామన్నారు. అయితే ముఖ్యమైన బిల్లులను హడావుడిగా ఆమోదించకుండా పరిశీలన కోసం జాయింట్ లేదా సెలెక్ట్ కమిటీకి పంపాలని ఆయన సూచించారు.


# ఎంపీలు, ఎమ్మెల్యేలపై గత ఐదేండ్లలో 56 సీబీఐ కేసులు: కేంద్రం




న్యూఢిల్లీ: సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) దేశంలోని ఎంపీలు, ఎమ్మెల్యేలపై నమోదు చేసిన కేసులకు సంబంధించి వివరాలను కేంద్ర ప్రభుత్వం ఇవాళ లోక్‌సభకు వెల్లడించింది. 2017 నుంచి 2022, అక్టోబర్ 31 వరకు గడిచిన ఐదేండ్లలో సీబీఐ దేశవ్యాప్తంగా ఎంపీలు, ఎమ్మెల్యేలపై 56 కేసులు నమోదు చేసిందని డిపార్టుమెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రెయినింగ్ లోక్‌సభలో ఒక ప్రకటన చేసింది.ఎంపీలు, ఎమ్మెల్యేలపై నమోదైన మొత్తం 56 కేసులకుగాను ఇప్పటి వరకు 22 కేసులలో చార్జిషీట్ దాఖలైందని లోక్‌సభకు తెలిపింది. తెలిపిన వివరాల ప్రకారం.. మొత్తం 56 సీబీఐ కేసులలో అత్యధికంగా 10 కేసులు ఆంధ్రప్రదేశ్‌లోనే నమోదయ్యాయి.ఆ తర్వాత ఆరేసి కేసులతో ఉత్తరప్రదేశ్, కేరళ రాష్ట్రాలు ఉన్నాయి. పశ్చిమబెంగాల్, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో ఐదేసి, తమిళనాడులో నాలుగు సీబీఐ కేసులు నమోదయ్యాయి. మిగతా రాష్ట్రాల్లో ఒకటి, రెండు, మూడు చొప్పున సీబీఐ కేసులు నమోదు చేసింది.

# దిల్లీలో కాషాయ కోటను బద్దలు కొట్టిన కేజ్రీవాల్..

### మున్సిపల్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ జయకేతనం




దిల్లీ: దేశ రాజధాని దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ లో 15 ఏళ్ల భాజపా పాలనను ఆమ్ ఆద్మీ పార్టీ ఊడ్చేసింది.బుధవారం వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో సీఎం అరవింద్ కేజ్రీవాల్ పార్టీ జయకేతనం ఎగురవేసింది. మొత్తం 250 వార్డుల్లో మెజార్టీ మార్క్(126)ను దాటి.. ఆప్ 129 స్థానాల్లో విజయం సాధించింది. మరో నాలుగు చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. దీంతో మేయర్ సీటు ఆమ్ ఆద్మీ వశమైంది. ఈ ఎన్నికల్లో భాజపా 101 వార్డులను దక్కించుకోగా.. మరో నాలుగు చోట్ల ముందంజలో ఉంది. భాజపా దిల్లీ చీఫ్ ఆదేశ్ గుప్తా నియోజకవర్గం పటేల్ నగర్‌లోని నాలుగు వార్డుల్లోనూ కాషాయ పార్టీ ఓటమిపాలవ్వడం గమనార్హం. ఇక కాంగ్రెస్ పార్టీ పూర్తిగా చతికిలపడింది. ఈ ఫలితాల్లో హస్తం పార్టీ కేవలం 8 స్థానాలకు పరిమితమైంది. మరో నాలుగు చోట్ల ఇతరులు విజయం సాధించారు.1958లో ఏర్పాటైన ఎంసీడీ ని 2012లో నాటి ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ హయాంలో మూడు కార్పొరేషన్లుగా ఏర్పాటు చేశారు. తిరిగి వాటిని ఈ ఏడాది విలీనం చేసి ఎంసీడీగా పునరుద్ధరించారు. మే 22 నుంచి ఇది అమల్లోకి వచ్చింది. దిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో దశాబ్దంన్నర పాటు భాజపానే అధికారంలో ఉంది. 2017 మున్సిపల్ ఎన్నికల్లో భాజపా 181 స్థానాల్లో గెలుపొందింది. ఆప్ 48, కాంగ్రెస్ 27 వార్డుల్ని కైవసం చేసుకున్నాయి.గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు గురువారం వెలువడనున్న వేళ.. దిల్లీ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ఆప్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపాయి. పార్టీ కార్యాలయం వద్ద ఆప్ కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. ఎన్నికల్లో విజయం పట్ల ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేశారు.దిల్లీ అసెంబ్లీలో 15 ఏళ్ల కాంగ్రెస్ పాలనను అరవింద్ కేజ్రీవాల్ పెకిలించారు. ఇప్పుడు దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో 15 ఏళ్ల పాటు అధికారంలో ఉన్న భాజపాను కూడా గద్దెదించారు. విద్వేష రాజకీయాలను దిల్లీ ప్రజలు ఇష్టపడటం లేదని రుజువైంది. స్కూళ్లు, ఆసుపత్రులు, విద్యుత్, పరిశుభ్రతకే వారు ఓటేశారు –హొపంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌భాజపాకు దిల్లీ ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారు. అభివృద్ధి కోసం పనిచేసిన వారికే ఓటేశారు. అరవింద్ కేజ్రీవాల్‌పై భాజపా చల్లుతున్న బురదను ప్రజలు తుడిచేశారు. ఇక, మేం దిల్లీని ప్రపంచంలోనే అందమైన నగరంగా మారుస్తాం –ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా

# జయహో బీసీ కాదు.. భయహో బీసీ సభ పెట్టాలి



న్యూఢిల్లీ:బీసీలను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం బీసీలను ఉద్ధరిస్తున్నామని బీసీ సభ పెట్టారని బీజేపీ ఎంపీ జీవీఎల్ అన్నారు.బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. జయహో బీసీ కాదు.. భయహో బీసీ సభ పెట్టాలని వ్యాఖ్యలు చేశారు. నిధులు, వనరులు లేకుండా బీసీ కార్పొరేషన్లు పెట్టి బీసీలను మోసం చేశారని విమర్శించారు. 50 శాతం పైగా ఉన్న బీసీలకు వైసీపీ ఎన్ని సీట్లు ఇచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. చేనేత, పద్మశాలి, యాదవులకు టికెట్లు ఇవ్వలేదన్నారు. అలంకార ప్రియమైన పదవులతో బీసీలకు ఒరిగింది ఏమి లేదని అన్నారు. వైసీపీ భయభ్రాంతులకు గురి చేసిన బీసీలకు క్షమాపణలు చెప్పాలని.. లేదంటే భవిష్యత్‌లో బీసీలు వైసీపీని నమ్మరని జీవీఎల్ తెలిపారు.






పార్స్ ఏపీ ఇన్చార్జ్ సిడబ్ల్యుసి మెంబర్ గూడూరి సీతామాలక్ష్మి సమక్షంలో పి ఉమాదేవి విశాఖపట్నం తూర్పు నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా పలువురు బహుజన నేతలు పి ఉమాదేవికి అభినందనలు తెలియజేశారు

## ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటమే లక్ష్యంగా మా ప్రభుత్వం పనిచేస్తుంది: కాకాణి



నెల్లూరు, డిసెంబర్ 7 : ముత్తుకూరు మండల వాసులకు చెప్పిన మాట ప్రకారం నాన్ ఫిషర్ మాన్ ప్యాకేజీని అందించామని, ప్రజలకు ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం నెరవేర్చడమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూరు మండలం మామిడిపూడి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎస్సీ కాలనీలో పర్యటించిన మంత్రికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ప్రతి ఇంటికి వెళ్లిన మంత్రి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారికి అందిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలియజేసి, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరాతీశారు. తొలుత గ్రామంలోని జగనన్న లే అవుట్లో నిర్మించిన ఇంటిని మంత్రి ప్రారంభించి, ప్రభుత్వ సహకారంతో సొంతింటి కలను సాకారం చేసుకున్న కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ మామిడిపూడి గ్రామంలో తనకు అపూర్వ స్వాగతం పలికి అక్కున చేర్చుకున్న ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టిస్తున్నామని, సొంత స్థలాల్లో కూడా ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం సాయం చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. దివంగత మహానేత రాజశేఖర్ రెడ్డి హయాంలో ముత్తుకూరువాసులకు నాన్ ఫిషర్మెంట్ ప్యాకేజీని అందిస్తామని హామీ ఇచ్చారని, ఆయన మరణాంతరం వచ్చిన ప్రభుత్వాలు ఈ ప్యాకేజీని కేవలం నాలుగు పంచాయతీలకు మాత్రమే అమలు చేస్తామని చెప్పి అసలు పట్టించుకోలేదన్నారు. అర్హత ఒకటే ప్రామాణికంగా ఎటువంటి దళారులు, నాయకులు లేకుండా నేరుగా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తున్నట్లు చెప్పారు. గ్రామాల అభివృద్ధి, సమగ్రంగా సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు మనోహర్ బాబు, సర్పంచ్ కాకి మస్తానమ్మ, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్న ప్రభుత్వం వైయస్సార్ ప్రభుత్వం: నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 7 (ప్రజా పాలన ప్రతినిధి.): ఆంధ్రప్రదేశ్ లో జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్న ప్రభుత్వం వైయస్సార్ ప్రభుత్వం అని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జయహో బీసీ మహాసభ కు శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తో భారీగా విజయవాడకి బయలుదేరిన నరసరావుపేట నియోజకవర్గ బీసీ సోదరులు. బుధవారం విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జయహో బీసీ మహాసభ – వెనుకబడిన కులాలే వెన్నెముక పేరిట తలపెట్టిన సమావేశానికి బుధవారం ఉదయం నరసరావుపేట నియోజకవర్గం నుంచి గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తో కలిసి వందలాది మంది బిసి సోదరులు తరలి వెళ్ళడం జరిగింది. గుంటూరు రోడ్డులోని ఆజాద్ పార్క్ వద్ద నరసరావుపేట నుంచి జయహో బీసీ మహాసభకు వెళ్ళే బస్సులను, కార్లను గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... అంబేద్కర్, జ్యోతి రావ్ పులే అసయాలకు అనుగుణంగా పని చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఇది. మూడున్నర ఏళ్లుగా అట్టడుగు వర్గాల వారికి మేలు చేస్తూ.. సామాజిక విప్లవ తీసుకువచ్చిన ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అన్నారు. బీసీలంటే వెనుకబడిన వర్గాలు కాదని.. సమాజానికి వెన్నెముక వర్గాలని.. నమ్మి వారికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో మరింత బలోపేతం చేసే దిశగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ గారు కృషి చేశారని గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కొనియాడారు . కులాల వారీగా 54 కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం, నామినేటెడ్ పోస్టులు మరియు అనేక ఉన్నత పదవులు కేటాయించడంతో పాటు స్పీకర్‌తో సహా మంత్రివర్గంలో 11మందికి చోటు కల్పించి బీసీలను ఆయన బలమైన శక్తులుగా తీర్చిదిద్దారన్నారు. 86 వేల కోట్ల రూపాయలు సంక్షేమ పథకాల ద్వారా బిసి లకు ఇచ్చారని, సచివాలయం ఉద్యోగాల్లో 70 శాతం మంది బిసి, ఎస్సీ, ఎస్టీలకు మైనార్టీలకు ఇచ్చిన ఘనత సీఎం ది అన్నారు . చంద్రబాబునాయుడు మాదిరి రాజ్యసభ సీట్లు అమ్ముకోకుండ సామాజిక న్యాయం కోసం 50% పైగా పార్లమెంట్ సీట్లను బిసిలకు కేటాయించిన ఘనత సీఎం వైఎస్ జగన్ గారిదన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో కూడా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల అందరి మద్దతుతో ఘన విజయం సాధించబోతున్నం అన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ బీసీ లకు....



మచిలీపట్నం : డిసెంబర్ 07 : ప్రజాపాలన :బుధవారం కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ బీసీ లకు కార్యక్రమం నిర్వహించారు రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న బిసి వ్యతిరేక వైఖరి , బిసి అణచివేత చర్యలను ఖండిస్తూ మచిలీపట్నంలో కృష్ణా జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి తదుపరి పాదయాత్రగా కలెక్టర్ గారికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా కొనకళ్ళ. నారాయణరావు మాట్లాడుతూ 34 వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించిన బీసీ ద్రోహి జగన్మోహన్ రెడ్డి. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేసిన 100 సంక్షేమ పథకాలను రద్దుచేసి, 34 వేల కోట్ల బీసీ నిధులను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దారి మళ్ళించడం సిగ్గుచేటు. మూడున్నర ఏళ్ల వైసీపీ పరిపాలనలో 34 వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి బీసీ సాధికారితను జగన్మోహన్ రెడ్డి మంట గలిపారు. ఆధరణ పథకం రద్దు చేశారు. స్థానిక సంస్థల్లో 10 శాతం రిజర్వేషన్లు కోత కోసి సుమారు 16,800 రాజ్యాంగబద్ధ పదవులను బీసీలకు దూరం చేశారు. రాష్ట్రంలో బీసీల అసైన్డ్ భూములు ఎనిమిది వేల ఎకరాలు పైబడి బలవంతంగా స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ ఇంచార్జి బాచ్చుల అర్జునుడు గారు, గుడివాడ నియోజకవర్గ ఇంచార్జి రావి వెంకటేశ్వర రావు గారు, పామర్రు నియోజకవర్గ ఇంచార్జి వర్ల కుమార్ రాజా గారు, పెదన నియోజకవర్గ ఇంచార్జి కాగితం కృష్ణ ప్రసాద్ గారు, పెనమలూరు నియోజకవర్గ ఇంచార్జి బోడె ప్రసాద్ గారు, మచిలీపట్టణం పార్లమెంట్ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ గారు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## "ఇదేం ఖర్మ మన బీసీలకు



పల్నాడు జిల్లా .వినుకొండ. డిసెంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి.): పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం.రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఇచ్చిన పిలుపుమేరకు పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మరియు వినుకొండ మాజీ శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులు ఆదేశాల మేరకు ఆదేశాల మేరకు..నియోజకవర్గ బీ.సీ సెల్ కమిటీ ఆధ్వర్యంలో, రాష్ట్ర జనాభాలో 50 శాతం పైగా ఉన్న వెనుకబడిన తరగతుల(బీసీ)కు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాడులు దౌర్జన్యాలు,అక్రమ కేసులు తప్ప బీసీలకు ఒరిగిందేమి లేదని, బడ్జెట్ కేటాయింపుల్లో,నామినేటెడ్ పదవుల్లో,బీసీ కార్పొరేషన్ లోన్లు, బీసీ సంక్షేమాన్ని మంటగలిపిన ఈ ప్రభుత్వంపై"ఇదేంఖర్మ మన బీసిలకు" కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో బీసీలకు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని నిరసిస్తూ వినుకొండ మండల తాసిల్దార్ ని కలిసి వినతి పత్రం అందజేసిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో వినుకొండ తెలుగుదేశం పార్టీబీసీనాయకులు పాల్గొన్నారు.

## "జయహెూ బిసి" మహాసభ




కంచికచర్ల డిసెంబర్ 7 ప్రజాపాలన ప్రతినిధివిజ య వాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత %ఁ% ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న జయ హెూ బీసీ మహాసభకు కంచికచర్ల మండలం కీసర పెం డ్యాల నుండి తరలి వెళ్తున్న పార్టీ బీసీ ప్రజాప్రతిని ధు లు –బీసీ నాయకులు కార్యకర్తలు అభిమానుల బ స్సు ను ఎంపిపి షేక్ మలక్ బషీర్, జిల్లా బి సి నాయ కుడు పరిటాల రాము జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీ సీలకు ఉన్నత స్థానం కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని ,బీసీల సం క్షేమం –అభివృద్ధికి వైయస్ జగన్ ప్రభుత్వం ఎనలేని కృషి చేసిందని తెలిపారు , బీసీల పార్టీగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలిచిందన్నారు , రానున్న రోజుల్లో బీసీ లకు మరింత అగ్రస్థానం దక్కేలా ముఖ్యమంత్రి వైయ స్ జగన్ మోహన్ రెడ్డి జయహెూ బీసీ మహాసభలో ని ర్ణయాలు తీసుకుంటారని తెలిపారు ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజాప్రతినిధులు , కో ఆప్షన్ సభ్యులు , వై ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,బీసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# టీడీపీ అధినేత అధికారికంగా, అభ్యర్ధులను ప్రకటించేనా?

చీరాల, డిసెంబర్ 07, ప్రజాపాలన : తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాక, అటు బాపట్ల, ఇటు చీరాల నియోజకవర్గాల ప్రజల్లో ఆసక్తిని రేపుతోంది. ఈనెల 9వ తేదీ బాపట్లలోను, 10వ తేదీ చీరాలలోనూ చంద్రబాబు పర్యటించ నుండడంతో, తెలుగుదేశం పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆయా నియోజకవర్గాలలో ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అటు బాపట్లలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వేగేశన నరేంద్ర వర్మ, ఇటు చీరాలలో, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ఎం ఎం కొండయ్య చంద్రబాబు పర్యటనను విజయవంతం చేసేందుకు, భారీ ఏర్పాట్లు తో, శాయ శక్తులా కృషి చేస్తు న్నారు. ప్రభుత్వ వ్యతిరేకత పెరుగుతున్న నేపథ్యంలో, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్న తరుణంలో, అభ్యర్థుల ప్రకటనపై అధినేత ఏ విధంగా వ్యవహరిస్తారో, అన్నది ఉత్కంఠతగా మారింది.

అధినేత అధికారిక ప్రకటనపై ఉత్కంఠ

త్వరలో జరగనున్న ఎన్నికలలో, తెలుగుదేశం పార్టీ తరపున చీరాల నుండి పోటీ చేసే అభ్యర్థి, ఖచ్చితంగా ప్రస్తుత టిడిపి చీరాల నియోజక వర్గ ఇన్చార్జి యం.యం.కొండయ్య అని, బాపట్ల తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ అని, ఇంచుమించు స్పష్టం అవుతూ ఉన్నా, ప్రజల్లో ఎక్కడో ఓ మూల, ఇంకా నెలకొన్న అభద్రతా భావాన్ని తొలగించాల్సిన బాధ్యత అధినేత చంద్రబాబు దే. ప్రజలలో నెలకున్న అపోహ లను పటాపంచలు చేయడంతో పాటు, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపగలిగితే, గెలుపు ఖాయం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇవన్నీ కేవలం అధినేత చంద్రబాబు అధికారికంగా, స్పష్టంగా ప్రకటిస్తేనే సాధ్యపడుతుంది.

అభద్రతాభావానికి గల కార ణాలివి...

చీరాల, బాపట్ల నియోజక వర్గాల పరిధిలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఎంత అభిమానం లోపల దాగి ఉన్నా, బాహాటంగా తెలుగు దేశం పార్టీకి మద్దతుగా బయటకి రావడానికి భయపడుతున్నారు. ఎందుకంటే ఆయా నియోజకవర్గాలలో అధికార ప్రభుత్వం వైసిపి అధికారంలో ఉంది. అధికారంలో ఉన్నవారికి ఎదురు వెళ్లి, తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలిచినా, రాబోయే ఎన్నికలలో ప్రస్తుతం ఉన్న వారికి సీటు ఇస్తే పర్వాలేదు కానీ, ఒకవేళ అభ్యర్థి మారితే, తమ పరిస్థితి ఏమవుతుందో అన్న అభద్రతాభావం ఇప్పటికీ ఉంది.

గతంలోనూ చేదు అనుభవాలు

పార్టీనే నమ్ముకుని ఎంతో ఖర్చు పెట్టి టికెట్ ఇచ్చేస్తారు అనుకున్న చివర నిమిషంలో, టికెట్ మరొకరికి ప్రకటించటం,మరియు బాపట్ల నియో జకవర్గాలలో జరిగింది. అప్పుడు మద్దతుగా నిలిచిన నాయకులు,కార్యకర్తలు ఎన్ని అష్టకష్టాలు పడాల్సి వచ్చిందో, క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరికి తెలుసు.

లబ్ధి పొందిన వారే పార్టీలు మారారు

చీరాల, బాపట్ల నియోజకవర్గా ల పరిధిలో, తెలుగుదేశంపార్టీ నుండి భారీగా లబ్ధి పొందినవారే పార్టీ మారడం విశేషం. గత 2014ఎన్నికల సమయం లో, చీరాల నియోజకవర్గంలో యాదవ సామాజిక వర్గం వారికి తప్పనిసరిగా ఎమ్మెల్సీ ఇస్తానని ప్రకటించిన చంద్ర బాబు, టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన పోతుల సునీతకు ఎమ్మెల్సీ ఇచ్చారు. యాదవ సామాజిక వర్గానికి మొండి చేయి చూపారు. 2019 ఎన్నికల తర్వాత, టిడిపి ఎమ్మెల్సీగా ఉన్న పోతుల సునీత, టిడిపి ఎమ్మెల్సీకి పదవికి రాజీనామా చేసి, వైసిపి ఎమ్మెల్సీ గా మారిపోయారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా గెలుపొందిన కరణం బలరామకృష్ణమూర్తి, తన కుమారుడిని అధికారికంగా వైసీపీలో చేర్పించి, తాను వైసిపి కి మద్దతు పలి కారు. బాపట్ల నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థిగా నిలబడి, ఓడిపోయిన ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్ భారతీయ జనతా పార్టీలో చేరారు.

నష్టపోయినా,నిజాయితీగా పార్టీనే నమ్ముకున్న నరేంద్ర వర్మ

గత ఎన్నికలలో ఖచ్చితంగా టికెట్ వస్తుందన్న, ఆత్మ విశ్వాసంతో పార్టీ కోసం, చీరలపంపిణీ,అన్నదానం తదితర పలు సేవా కార్యక్రమాల కోసం, నరేంద్ర వర్మ భారీగా ఖర్చు పెట్టారు. టికెట్ దక్కకపోయినా, పార్టీపై అదే అభిమానంతో, అంతే నమ్మకంతో నేటికీ నిజాయితీగా నిలబడిన, నరేంద్ర వర్మను అభినందించాల్సిందే.

పార్టీయే లేదనుకున్న పరిస్థితులలో,పార్టీ కి పునర్జీవం పోసిన కొండయ్య.

తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా గెలుపొందిన కరణం బలరామ కృష్ణమూర్తి, వైసీపీకి మద్దతు పలకడంతో, ఆయన వంట ఉన్న టిడిపి కీలక నేతలంద రూ, వైసీపీలో చేరిపోయారు. దీంతో చీరాల లో ఇంచుమించు తెలుగుదేశం పార్టీ తుడుచుకు పోయిందన్న భావన ప్రజల్లో నెలకొంది. అటువంటి క్లిష్ట పరిస్థితులలో, టిడిపి నియో జకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన యం.యం.కొండ య్య, నియోజక వర్గం లో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చారనటంలో అతిశయోక్తి లేదు.

చీరాల, బాపట్ల లలో తెలుగు దేశం పార్టీకి పూర్వ వైభవం.

గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న హయాంలో, పార్టీ కార్యాలయాలు, పార్టీ కార్యక్రమాలలో, ఎటువంటి సందడి అయితే ఉందో,అదే సందడి ఇప్పుడు కూడా, చీరా ల, బాపట్ల నియోజకవర్గాలలో నెలకొని ఉండటం గమనార్హం.

పోటాపోటీగా టిడిపి నేతల సేవా కార్యక్రమాలు

చీరాల, బాపట్ల నియోజక వర్గా లలో, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిలు, పోటాపోటీగా సేవా కార్యక్రమా లు నిర్వహించటం, ప్రజల్లో అభిమానాన్ని చూరగొంది. టిడిపి అధినేత పిలుపుమేరకు, ఎంత వ్యయాన్ని సైతం ఓర్చు కుంటూ, విశాలమైన పార్టీ కార్యాలయం ఏర్పాటుతో పాటు, అన్నా క్యాంటీన్ ప్రారంభించి, నరేంద్ర వర్మ పేద ప్రజలకు ఆరాధ్యుడు అయ్యాడు. బాపట్ల ఇంచార్జ్ నరేంద్ర వర్మ లానే, చీరాల టిడిపి ఇంచార్జ్ కొండయ్య, నాయకులకు, కార్య కర్తలకు, అందుబాటులో ఉంటూ, అండదండలు అందిం చటం విశేషం. కార్యకర్త ఒకరు ఆసుపత్రి పాలైతే, టిడిపి ఇన్చార్జి కొండయ్య తో పాటు ఆయన కుమారుడు అమర్నాథ్ సైతం, జాగారం ఉండి, ఆ కార్యకర్తకు వైద్యం అందించేందుకు, చేసిన కృషి చీరాల ప్రజల గుండెల్లో ఆధారాభిమానాలని నింపేసింది.

అధికారం ఉన్నవారి కన్నా, అధికంగానే అండదండలు అందిస్తున్నారు

కరోనా కష్టకాలంలో ప్రజలకు, పాత్రికేయులకు, అధికారంలో లేకపోయినా, బాపట్ల నియోజ కవర్గ పరిధిలో, టిడిపి ఇన్చార్జి నరేంద్రవర్మ అందించిన చేయూ త, సామాజిక సేవలు నిరూపమానం.

కోవర్టు లతోనే తలనొప్పి

చీరాల, బాపట్ల నియోజక వర్గాల పరిధిలో, టిడిపి లో ఉండి కొందరు, పార్టీకి దూరంగా ఉండి మరి కొందరు, టికెట్టు వచ్చేది మనకే, ఇప్పుడు ఉన్న ఇంచార్జి కి కష్టమే, ఇంతకుముందు ఏం జరిగిందో గుర్తు లేదా ఏంటి?, అంటూ, చాప కింద నీరులా చేసే దుష్ప్రచారం,పార్టీ మీద అభిమానాన్ని, బాహాటంగా చాటుకునేందుకు కూడా భయపడేలా చేస్తుంది.

చంద్రబాబు మాటలే రామ బాణాలు

ఎట్టి పరిస్థితులలో మీ అభ్యర్థి మారే ప్రసక్తే లేదు.., బాపట్ల కి నరేంద్ర వర్మ, చీరాల కి కొండయ్య మాత్రమే తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులు, వారికే బీఫారాలు ఇస్తాను, అని అధినేత స్పష్టంగా అధికారికం గా ప్రకటించగలిగితే, చీరాల, బాపట్ల నియోజకవర్గాలలో తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరు.

అధికారికంగా అధినేత ప్రకటించకపోతే మరింత ప్రమాదం

అధినేత అభ్యర్థులను మరోసారి నిక్కచ్చిగా, స్పష్టంగా, అధికారికంగా ప్రకటించకపోతే, కోవర్టులు మరింత రెచ్చిపోయే ప్రమాదం ఉంది. చూశారా..?, మేము ముందే చెప్పాము.!, వీరు అభ్యర్థులు కాదని, అందుకే చంద్రబాబు ప్రకటించలేదు..!, నిజమైన అభ్యర్థులు వీరే అయితే, ప్రకటించేవాడు కదా..?, అని తెలుగుదేశం పార్టీ నాయకులలో, కార్యకర్తలలో అనుమానాలు రేకెత్తేలా విషపు బీజాలు నాటే ప్రమాదం పొంచి ఉంది.







తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి కృషి ప్రశంసనీయం

ఎప్పటికప్పుడు తెలుగుదేశం పార్టీలో జవసత్వాలు నింపు తూ, క్షేత్రస్థాయి నుండి మరో సారి బలోపేతం చేసేందుకు,బాపట్ల జిల్లా పరిధిలోని ఆయా నియోజక వర్గాలలో విస్తృతంగా పర్యటిస్తూ, తెలుగుదేశం పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేస్తున్న కృషి ప్రశంసనీయం.

# ఉపాధ్యాయుడు సస్పెన్షన్

జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి. జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడు తాడి శంకరాచార్యులు సస్పెండ్ చేస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది పాఠశాలలో ఏడవ తరగతి విద్యార్థితో అసభ్యకర ప్రవర్తనపై ఫిర్యాదుగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు ఈ సంఘటనపై పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు ప్రజా సంఘాలు ఆందోళనలు చేపట్టారు ఆంగ్ల ఉపాధ్యాయుడిని విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు ఎం ఈ ఓ ఆర్.స్వామి తెలిపారు.

## ఉప్పలగుప్తంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని చేపట్టిన మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల



ఉప్పలగుప్తం డిసెంబర్ 07 ప్రజాపాలన ప్రతినిధి: అమలాపురం నియోజకవర్గం అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం గోపవరం ,సరిపల్లి గ్రామంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" అనే కార్యక్రమం బుధవారం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొని ఇంటింటికీ వెళ్ళి వైసిపి అరాచక పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని తెలుసుకుని వాటిని ఆయన నమోదు చేసుకున్నారు. తదుపరి ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ..జగన్ రెడ్డి పాలనలో మీరు ఎదుర్కొంటున్న సమస్యల్ని తెలుసుకుని వాటిని తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టిలో పెట్టి ఆయన ద్వారా ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయటానికి నేరుగా మీమీ గృహాలకు విచ్చేశామని అన్నారు. ప్రభుత్వంపై మేము చేస్తున్న పోరాటానికి మద్దతుగా నిలవడానికి ౦91- 92612 92612 నంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మరియు వివిధ గ్రామ కమిటీ అధ్యక్షులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీ సభ్యులు మరియు రాష్ట్ర మరియు జిల్లాస్థాయి నాయకులు పాల్గొన్నారు.

## ఉమెన్స్ కబడ్డీ పోటీలలో విజేతలకు బహుమతులను అందజేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్

నందిగామ డిసెంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి:పట్టణం లోని కె.వి.ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కృష్ణా యూనివర్సిటీ స్థాయి అంతర్ కళాశాలల ఉ మెన్స్ క బడ్డీ పోటీలలో గెలుపొందిన వారికి శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు బహుమతు లను అందజేశారు




ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గ్రామీణ ప్రాంత క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహిం చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని విద్యార్థులు కూడా చదువుతోపాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంపొం దించుకోవాలని సూచించారు , గెలుపు -ఓటములుస హజమని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో నడుచుకోవా లని తెలిపారు , గ్రామీణ ప్రాంత క్రీడాకారులను గుర్తిం చి వారి నైపుణ్యాన్ని -ప్రతిభను పెంపొందించి వారు ఉన్నత స్థానాలకు ఎదిగేలా ప్రభుత్వం ప్రత్యేక టోర్న మెంటల్ నిర్వహిస్తుందన్నారు , భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాల్లో కూడా క్రీడలకు ప్రాధాన్యత ఉ ంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కెవిఆర్ కళాశాల ప్రిన్సిప ల్ రాయప్ప ,వాసిరెడ్డి బాబురావు ,పిటి వాసిరెడ్డి నా గేశ్వరరావు , అధ్యాపకులు వాసుదేవరావు , స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు .

## జి ఎస్ హెచ్ డి కేబుల్ నెట్ వర్క్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ డిసెంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి:పట్టణం లోని గాంధీ సెంటర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జి ఎస్ హెచ్ డి కేబుల్ నెట్ వర్క్ ను శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ బుధ వారం ప్రారంభించారు , అనంతరం యాజమాన్యానికి శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక వై ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# వైసీపీ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం



నరసాపురం, డిసెంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి) :వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని 1వ వార్డు లాకుపేటలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, నియోజకవర్గ తెదేపా సీనియర్ నాయకులు కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడులు పార్టీ శ్రేణులతో కలిసి ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వార్డులోని ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను ఆరా తీశారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటినుండి రాష్ట్రం అభివృద్ధిలో శూన్యమని గంజాయి, మాదకద్రవ్యాలు, హత్యలు, దౌర్జన్యాలు, మహిళలపై అత్యాచారాలలో మాత్రం రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదేనని విమర్శిస్తూ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అని వైసీపీ ప్రభుత్వ దుర్మార్గ పరిపాలనను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాలూరి బాబ్జి, పార్టీ నేతలు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, కోరాడ పాపారావు, సంకు భాస్కర నాయుడు, తిరుమాని శశిదేవి, పెమ్మాడి శ్రీదేవి, కొలచన పద్మ, ముస్కూడి రవి, కరణం రాంబాబు, చెల్లబోయిన వాసుబాబు, ఆకుల భుజంగరావు, ఎండి మౌలాలి ఖాన్, షాన్వాజ్ ఖాన్, బుంగా రమేష్, రేవు పద్మారావు, అంతర్వేది సూర్యచంద్రరావు, గుడాల నాని, మల్లాడి మూర్తి, తమరాపు వెంకటేశ్వరరావు, కడలి నాగిశెట్టి, మామిడిశెట్టి సత్యనారాయణ, గుడాల సునీత, కడలి రమణ, మామిడిశెట్టి రమాదేవి, కొప్పాడి భూలక్ష్మి, మల్లాడి పద్మావతి, మామిడిశెట్టి వరలక్ష్మి, కడలి లక్ష్మి, మల్లాడి మణి, కుమిలి రమణమ్మ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ రమేష్ పుట్టినరోజు వేడుకలు



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 7: స్థానిక జయ నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ బచ్చు రమేష్ పుట్టినరోజు వేడుకలు ఆస్పత్రి ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ముందుగా దైవ సేవకులు వెలిశెట్టి రాంబాబు, అనిల్, సిహెచ్ రాజేష్ సిహెచ్ యెహోవా ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం హాజరై కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అనేకమంది ప్రముఖులు అభిమానులు హాజరై ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా ఆర్గనైజింగ్ సెక్రటరీ పులి ప్రసాద్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో తక్కువ ఖర్చుకే వైద్యం అందించి పేదవారి డాక్టర్ గా పేరుగాంచిన డాక్టర్ రమేష్ 55 పుట్టినరోజు జరుపుకోవడం చాలా సంతోషదాయకమని అత్యవసర పరిస్థితుల్లో అర్ధరాత్రి సమయాల్లో వైద్యం అందించి పేదవారి ప్రాణాలు కాపాడే డాక్టర్గా పేరుగాయించాలని ఆయనకా భగవంతుడు నిండు నూరేళ్లు ఆయుష్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త కర్రీ రామచంద్ర రెడ్డి జగ్గంపేట టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, కుదప వాసు, వెలిశెట్టి బుజ్జి, కొండ్రోతు శ్రీను, మండపాక అప్పన్న దొర, దేగల సత్తిబాబు, ముత్యాల బుజ్జి, కోడూరి సత్యనారాయణ, మారిశెట్టి రాము, కోడూరి రమేష్, నేదురి గణేష్, పలివెల యేసు రాజు, నాగిరెడ్డి అనిల్, యాళ్ళ రాంబాబు, కింగం బుజ్జి, ఆంధ్ర ఖ్యాతి శ్రీను మెట్ట సీమ పోలరాజు, చంద్రశేఖర్, కొత్త నాగ పండు, రీసు రమణ, గొర్ల వీరబాబు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి




భీమవరం, డిసెంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి) :తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతంచేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం డిమాండ్ చేసారు. బుధవారం స్థానిక సుందరయ్య భవనంలో బలరాం మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు వేగంగా రావడం వలన రైతుల్లో ఆందోళన నెలకొందని అన్నారు. ధాన్యం మాసూళ్లు మధ్యలో ఉన్నాయన్నారు. కొన్ని చోట్ల ఇంకా నూర్పిడులు చేస్తున్నారన్నారు. ధాన్యం కొనుగోళ్లు చాలా మందకొడిగా సాగుతున్నాయని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాల వలన రైతులు పండించిన పంటను వేగంగా అమ్ముకునేందుకు వీలులేదన్నారు. వాతావరణం మారిన నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే రంగంలోకి దిగి కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రతీ రైతుకీ అందేలా చూడాలన్నారు. తేమ శాతంతో సంభందం లేకుండా కొనుగోళ్లు చేయాలని రైతులకు అవసరమైన సంచులను అందుబాటులో ఉంచాలని బలరాం కోరారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా మొత్తం రైతాంగాన్ని ఆదుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. రైతుల ఆందోళనను అర్థం చేసుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఒకటి రెండు రోజుల్లో సాధ్యమైనంత మేరకు ధాన్యం కొనుగోళ్లు చేయాలని బలరాం కోరారు.

## స్థలం ఆక్రమణ



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.:రామవరం గ్రామం నుండి బూరుపూడి గ్రామం కి మధ్యలో నిర్మిస్తున్న ఇండియన్ ఆయిల్ బంక్ సంబంధించి ఎన్ హెచ్-16 రోడ్డు ఆక్రమించుకొని ఆయిల్ బంకు వారికి దారి పొడవునా రివైడర్ నిర్మించుకున్నారు నిత్యం వాహనాలు వెళ్లే దారిలో రోడ్డు అంచున రివైడర్ కట్టడం ఏమిటి ఎన్ హెచ్-16, వారిని అడగగా వారు మా పరిమిది కాదు టోల్ ప్లాజా వారిది అన్నారు టోల్ ప్లాజా వారిని అడగగా వారు పొంతన లేని సమాధానం చెబుతున్నారు బంక్ యాజమాన్యం లేరు ఎన్ హెచ్-16 రోడ్డు వారి యొక్క స్థలంలో ఇంకా 100 అడుగులు ఉండగా అక్రమ స్థలంలో తొలగించవలసిందిగా కోరుచున్నాము ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి ఒక పక్కన ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోలేని హైవే సిబ్బంది నిర్లక్ష్యం వహించడం లేదు ఏ ప్రమాదాలు జరిగితే హైవే సిబ్బంది బాధ్యత వహిస్తారు అని భారతీయ జనతా పార్టీ జగ్గంపేట మండల అధ్యక్షులు మేక వీరబాబు ప్రశ్నించారు

### గుమ్మడి వారి కల్యాణ మహోత్సవ ఆహ్వానం...

రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి: సత్తెనపల్లి నియోజకవర్గం రాజుపాలెం మండలం పెద్ద నెమలిపురి గ్రామంలో మన జనసేనపార్టీ యువ నాయకులు గుమ్మడి.అనిల్ కుమార్-హేమలత గార్ల కల్యాణ మహోత్సవం తేదీ:08-12-2022 అనగా రేపు మధ్యాహ్నం 12 గంటలకు జరుగుచున్నది.ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె.వెంకటేశ్వరరావు గారు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన.శ్రీనివాస్ యాదవ్ గారు,రాష్ట్ర కార్యదర్శులు నయాబ్. కమాల్ గారు,సయ్యద్ జిలానీ గారు,వడ్రాణం. మార్కండేయ బాబు గారు,ప్రోగ్రాం కమిటీ చైర్మన్ కల్యాణం.శివ శ్రీనివాస్ గారు, జనసేనపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి.అరుణ గారు,రాజుపాలెం మండలం జనసేనపార్టీ అధ్యక్షులు తోట. నరసయ్య గారు మరియు ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేనపార్టీ నాయకులు పాల్గొనుచున్నారు.కావునా సత్తెనపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలకు, మండల కార్యవర్గ సభ్యులకు,వీరమహిళలకు "ప్రత్యేక ఆహ్వానం" కావునా ప్రతి ఒక్కరు పాల్గొనాల్సిందిగా కోరుకుంటున్నాము...

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల తొలగింపు నిర్ణయం ఉపసంహరించుకోవాలి: కారెం




అమలాపురం డిసెంబర్ 07 ప్రజాపాలన ప్రతినిధి.: ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల తొలగింపు నిర్ణయం ఉపసంహరించుకొని అందరినీ రెగ్యులరైజ్ చేయాలి. అంటూ అంబేద్కర్ కోనసీమ జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు బుధవారం పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. పదేళ్ళ లోపు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను సర్వీస్ నుండి తొలగించడంలేదన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటన మోసపూరిత మైందని మరోసారి రుజువైంది. 'ముఖ్యమంత్రి ఆగ్రహించారు. ఎవర్నీ తొలగించమని' భరోసా ఇచ్చిన మరుక్షణమే ఇది తాత్కాలికమేనని ప్రభుత్వ జీవోలే స్పష్టం చేస్తున్నాయి. కాబట్టి ఇచ్చిన మాట ప్రకారం తక్షణం ఆ జీవోను ఉపసంహరించాలని, అందరినీ రెగ్యులరైజ్ చేయాలని సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సిపిఐ(యం) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది. తాము అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం విధానాన్ని అమలు చేస్తామని 2019 ఎన్నికల్లో వాగ్దానం చేసిన వైసిపి ఇప్పుడు యూటర్న్ తీసుకుని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులపై వేటు వేయాలనుకోవడం దారుణం. పదేళ్ల లోపు సర్వీస్ గల ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగించాలని నవంబర్ 28న ఒక సర్క్యులర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందని ఈ నెల 4న మీడియాలో వార్త వచ్చింది. ఉద్యోగుల్లో వ్యతిరేకత రావడంతో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అది కమ్యూనికేషన్ గ్యాప్ వల్ల జరిగిందని, ముఖ్య మంత్రి అగ్రహించారంటు ఎవరి ఉద్యోగాలు తొలగించబోమని 5న మీడియాకు వివరణ ఇచ్చారు. అంతేగాక 6న జరిగిన ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల సమావేశం లోనూ నమ్మబలికారు. కానీ 5వ తేదీన అదే డైరెక్టరేట్ ఆఫ్ అకౌంట్స్ శాఖ నుంచి పాత ఉత్తర్వులను ప్రస్తుతానికి నిలిపివేస్తున్నామని ఇది కొంతకాలం మాత్రమేనని ఉత్తర్వులు జారీ చేసి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులపై కత్తి వేలాడదీశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులపై ఇటువంటి కక్షపూరిత విధానాన్ని ప్రభుత్వం విడనాడాలని, తన ఎన్నికల హామీ మేరకు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల్ని రెగ్యులర్ చేయాలని సిపిఎం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు డిమాండ్ చేస్తున్నది.

## ఇదేమి కర్మ మన రాష్టానికి.. కలెక్టర్ కు వినపత్రం




అమలాపురం డిసెంబర్ 07 ప్రజాపాలన ప్రతినిధి :డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం వద్ద జిల్లా తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో జరిగిన ఇదేం ఖర్మ మన బీసీ లకు అంటూ నిరసన తో కూడిన కార్యక్రమాన్ని బుధవారం చేబట్టారు. తదుపరి జిల్లా కలెక్టర్ స్థానంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు కు ఇదేమి కర్మ రాష్ట్రానికి అనే వ్రాత తో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు..ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ గంటి హరీష్ బాలయోగి, జిల్లా పార్టీ అధ్యక్షులు రెడ్డి అనంతలక్ష్మి సుబ్రహ్మణ్యం, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనందరావు, అమలాపురం మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనంద్ రావు, మాజీ జెడ్పి చైర్మన్ నామన రాంబాబు మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




Sub-అసెంబ్లీ నియోజక వర్గం ఓనర్-Reg

అంబేడ్కర్ టీవీ ఛానల్‌లో ఒక నియోజక వర్గానికి ఓనర్ కావాలి అంటే 100 మందితో ఒక్కొక్కరు 20వేల రూపాయల చొప్పున షేర్స్ తీసుకొనేటట్లు చేయగలిగితే వారిని అసెంబ్లీ ఓనర్‌గా ప్రకటించబడును. వారి షేర్స్ 5 సంవత్సరములకు Double అవుతుందని హామీ ఇస్తూ ఒప్పంద పత్రం ఇస్తున్నాం. ఆ నియోజకవర్గ వార్తలపై హక్కులు Free గా ఇస్తున్నాము.

ఈదేశం బాగుండాలని కోరుకొనే అన్ని కులాలు వారు అర్హులే .

అంబేడ్కర్ ఆశయం నెరవేర్చటమే మా ధ్యేయం .

మీరు కూడా ఓనర్ కండి
అంబేడ్కర్ ఆశయాన్ని నెరవేరుద్దాం?..

డాక్టర్. కె. శివభాగ్యారావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్, PARS

# ప్రజాపాలన

**సంపాదకీయం**

**గురువారం 08, డిసెంబరు 2022**


## దేశ సమగ్రత, ప్రజల ఐక్యతకు లౌకికవాదమే శిరోధార్యం

అందుకే రాజ్యాంగ నిర్మాతలు జాతీయోద్యమ వారసత్వాన్ని కొనసాగించడానికి ...మన దేశం ఒక లౌకిక రాజ్యంగా ఉండాలని, సర్వమత సమానత్వాన్ని పాటించాలని, అన్ని భాషలను గుర్తించి గౌరవించాలని రాజ్యాంగంలో ఆ అంశాలను చేర్చారు. అయితే సంఘ్ పరివార్ చేతిలో నేడు రాజ్యాంగం అపహాస్యానికి గురికాబడుతున్నది. ఇతర మతాల ప్రజలందరూ భయం భయంగా బతికే వాతావరణం కల్పించి ప్రజల మధ్య విభజన తేవాలని సంఘ్ పరివార్ భావిస్తున్నది. బాబ్రీ మసీదు కూల్చివేత ఒక గాయమైతే, సంఘ్ పరివార్ చేతిలో భారత రాజ్యాంగం మరెన్నో గాయాలకు గురికావాల్సిన పరిస్థితులు నేడు ఉన్నాయి. లౌకిక వాదులు, ప్రజాస్వామ్య ప్రియులు భారత దేశ సమగ్రతను, సమ భావాన్ని గౌరవించే వాళ్ళందరూ ఏకోన్ముఖంగా రాజ్యాంగ విలువల పరిరక్షణకు లౌకికవాదాన్ని కాపాడుకోవడానికి నడుం బిగించాల్సిన సమయం ఆసన్నమైనది. డిసెంబర్ 6 అంటేనే, ముప్పై సంవత్సరాల కిందట బాబ్రీ మసీదును మనువాద ముష్కరులు దాడి చేసి దౌర్జన్యంగా అయోధ్య లోని చారిత్రక కట్టడాన్ని కూల్చివేసిన రోజు. లౌకికవాద రాజ్యాంగానికి ఆరోజు జరిగిన గాయం ప్రతి సంవత్సరం గుర్తుకొస్తూనే ఉంటుంది. అదే రోజు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కూడా. బాబ్రీ మసీదు పైనే కాకుండా అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై దాడి చేయడానికి గాను బహుశా అదే తేదీని ఈ దాడికి ఎంపిక చేసుకున్నారేమో. మూడు దశాబ్దాలు గడిచిపోయాయి. కానీ లౌకిక రాజ్యాంగంపై దాడి నేటికీ కొనసాగుతూనే ఉన్నది. కాశీ లోని జ్ఞానవాపి మసీదును, మధుర లోని షాహి ఈద్‌గానూ స్వాధీనం చేసుకుంటామని సంఘ్ పరివార్ శక్తులు ప్రతిరోజూ హెచ్చరికలు చేస్తూనే ఉన్నాయి. ప్రాచీన కట్టడాల పరిరక్షణకై కట్టుబడి ఉంటామని సుప్రీంకోర్టు, కేంద్ర ప్రభుత్వం పదే పదే హామీలిచ్చినా, పార్లమెంటు ప్రత్యేక చట్టం చేసినా... సంఘ్ పరివార్ శక్తులు వాటిని లెక్క చేయకుండా ప్రతి చారిత్రక కట్టడానికి మతం రంగును పులుముతూ...ఇది తమ ఆత్మగౌరవ సమస్యగా చిత్రీకరించి ఒక మతం ప్రజల్ని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత భారత రాజ్యాంగానికి ప్రమాదం రోజు రోజుకు పెరుగుతూ ఉంది. బిజెపి మాతృకైన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏ రోజూ భారత రాజ్యాంగాన్ని తమదిగా భావించడం లేదు. రాజ్యాంగం లోని ప్రజాస్వామ్యం, లౌకికతత్వం అనే పదాలు పాశ్చాత్య దేశాల ప్రభావంతో చేర్చబడినవిగా ఆర్.ఎస్.ఎస్ భావిస్తోంది. భారత దేశానికి ప్రజాస్వామ్య వ్యవస్థ పనికి రాదని కొందరు నిబద్ధులైన, దేశం పట్ల అంకిత భావం కలిగిన ధర్మకర్తలు ఈ దేశాన్ని పరిపాలించాలని వారి భావన. అందుకే గౌతమ్ అదానీ, ముఖేష్ అంబానీ, అనిల్ అంబానీ లాంటి శత సహస్ర కోటీశ్వరులకు దేశ ఆర్థిక వ్యవస్థను అప్పజెప్పడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రైవేటీకరణ, ద్రవ్యీకరణ లాంటి అందమైన పదాలను జోడించి ప్రజా సంపదనంతా కట్టబెట్టడానికి, ప్రకృతి వనరులు యథేచ్ఛగా కొల్లగొట్టడానికి అనుమతులిస్తున్నారు. కార్పొరేట్లకు లొంగిపోయి వీరు చేస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలను ప్రజలు గమనించకుండా ఉండేందుకు మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజల మధ్య మతాల పేర్లతో వైషమ్యాలను సృష్టిస్తూ భౌతికంగా దాడులు చేసుకునే వాతావరణాన్ని కల్పిస్తున్నది. రాజ్యాధికారాన్ని ఉపయోగించుకుని ఆర్.ఎస్.ఎస్ ఎజెండాను అమలు జరిపే కార్యక్రమాన్ని మోడీ సర్కార్ వేగవంతం చేస్తోంది. భారతదేశం బ్రిటీష్ పాలన కంటే ముందు ఒక దేశంగా లేదు. అనేక దేశాల సమూహంగా ఉన్నది. అనేక భాషల ప్రజలు, అనేక మత విశ్వాసాలతో ఉన్నవారంతా కలసి మెలసి ఒకే రాజ్యంలో సహజీవనం చేసే సత్ సాంప్రదాయం వందల సంవత్సరాలుగా భారత ప్రజల మధ్య ఉన్నది. హిందూ రాజుల వద్ద ఇతర మతాలకు చెందిన సైనిక అధికారులు, మంత్రులు, ముస్లిం రాజుల వద్ద హిందూ మతానికి చెందిన మంత్రులు, సైనిక అధికారులు ఉండేవారు. ఆధిపత్యం కోసం రాజ్య కాంక్షతో యుద్ధాలు తప్ప...ఆనాడు జరిగిన యుద్ధాలేవీ మత యుద్ధాలు కావు. బ్రిటీష్ ప్రభుత్వం జాతీయోద్యమంలో చీలిక తెచ్చి తమ పాలనను కొనసాగించడం కోసం 'విభజించి పాలించు' సూత్రంలో భాగంగా భారతీయ ప్రజల మధ్య హిందూ, ముస్లిం మతాల పేరుతో ప్రజల్ని విభజించే కార్యక్రమం చేసింది. బాబ్రీ మసీదు వివాదం కూడా బ్రిటిష్ కుట్రలో భాగమే. దేశ విభజన జరిగిన సందర్భంలో జరిగిన మారణహోమానికి కూడా బ్రిటిష్ నాటిన మత విభజన విష బీజమే కారణం. అందుకే స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగాన్ని లిఖించడానికై ఏర్పడిన రాజ్యాంగ పరిషత్ సమావేశంలో నాటి జాతీయోద్యమ నాయకులందరూ ప్రజల మధ్య ఐక్యత, దేశ సమగ్రత కాపాడుకోవడానికై అన్ని మతాలను సమ భావనతో చూసేలా, అన్ని విశ్వాసాలను సమానంగా గౌరవించేలా రాజ్యాంగం ఉండాలని భావించారు. అందుకే రాజ్యాంగ పీఠికలో ఈ విషయాన్ని ఇలా ప్రస్తావించారు. "భారత పౌరులందరికీ సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ న్యాయం, భావము, భావ ప్రకటన, విశ్వాసము, ధర్మము, ఆరాధన స్వాతంత్ర్యము, అంతస్తుల్లోనూ, అవకాశాల్లోనూ, సమానత్వమును చేకూర్చుటకు మరియు వారందరిలో వ్యక్తి గౌరవము, జాతి ఐక్యతను, అఖండతను, సౌభాతృత్వమును, పెంపొందించుటకు, సత్యనిష్టా పూర్వకంగా తీర్మానించడమైనది." రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ఆయన అనుయాయులు ప్రారంభం నుండి మత విద్వేషాన్ని పెంచడానికి తమ పాలనను వినియోగిస్తున్నారు. గో రక్షణ పేరుతో ముస్లింలు, దళితుల పైన దేశవ్యాప్తంగా దాడులు జరిగాయి. అనేక మంది అమాయకులు గో మాంసాన్ని తిన్నారనో, అమ్మారనో ఆరోపణలకు గురై సామూహిక హత్యలకు బలయ్యారు. శాంతి భద్రతలు కాపాడాలని సుప్రీంకోర్టు కేంద్రానికి ఆదేశాలిచ్చినా, ఆ ఆదేశాలను పట్టించుకోనవసరం లేదని గోరక్షకులు చేస్తున్న పవిత్ర కార్యక్రమాన్ని కొనసాగించమని ఆర్.ఎస్.ఎస్ అధినేత మోహన్ భగవత్ బహిరంగంగా పిలుపునిచ్చారు. దీన్నిబట్టే భారత రాజ్యాంగంపై వీరికున్న ప్రేమ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. ఆ తర్వాత కూడా లవ్ జిహాద్, ఘర్ వాపసీ లాంటి పిలుపులతో ముస్లీం మైనార్టీలపై విద్వేషాన్ని పెంచడం, దాడులు నిర్వహించడం చేస్తూనే ఉన్నారు. ముస్లిం పర్సనల్ లా ను పూర్తిగా మార్చివేస్తామని హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు. మత విద్వేషాన్ని పెంచే కార్యక్రమంలో భాగంగా పౌరసత్వ చట్టాన్ని సవరించి భారత దేశంలో ఉంటున్న ముస్లింలు మినహా ఇతర మతాల వారికి మాత్రమే పౌరసత్వాన్ని ఇస్తామని చట్టం చేయడం దానికి పునాదిగా ఎన్.ఆర్.సి, ఎన్.పి.ఆర్ లను రూపొందించి ముస్లింలను దేశం నుంచి పంపేస్తామని బెదిరించడం...హిజాబ్, హలాల్ పేర్లతో అల్లర్లు సృష్టించడం ఇవన్నీ కూడా ఆర్.ఎస్.ఎస్ ఎజెండాలో భాగమే. హిందీ - హిందూ - హిందూస్తాన్ అన్నది ఆర్.ఎస్.ఎస్ నినాదం. దేశంలో గుర్తింపు కలిగి కోట్లాది మంది ప్రజలు మాట్లాడే భాషలు 26కు పైగానే ఉన్నాయి.

# జంకు లేని నయవంచన



మాటతప్పం, మడమ తిప్పం అని జగన్మోహనరెడ్డి అదేపనిగా వల్లె వేస్తారు. కాని అధికారమే పరమావధిగా అబద్ధాలు ఆడుతున్నట్లు ఆయన ప్రభుత్వమే తేల్చి చెబుతోంది. 28 నవంబరు 2022వ తేదీన రైతన్నలకు జమ చేస్తున్న ఇన్ పుట్ సబ్సిడీ, ఇంకా వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల పేరుతో ఇచ్చిన ఫుల్ పేజీ ప్రకటనలు చూస్తే స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇంతటి రైతు భరోసా ఇచ్చిన ప్రభుత్వం మరోటి లేదన్న భ్రమ కలుగుతుంది. గత ప్రభుత్వం - మన ప్రభుత్వం అంటూ చెప్పిన దాంట్లో నిజానిజాలు ఏమిటి? రాష్ట్రంలో 85.14లక్షల మంది రైతులు ఉండగా వీరిలో ఐదు ఎకరాల లోపు రైతులు 75.5 లక్షలు. వీరిలో పంట రుణాలు తీసుకునే రైతులు 52 లక్షల పైన ఉంటారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో లక్ష వరకు ఉన్న రుణాలకు సున్నా వడ్డీ పథకం, లక్ష నుంచి మూడు లక్షల వరకు ఉన్న పంట రుణాలకు పావలా వడ్డీ పథకం వర్తించేది. కానీ ఈ వైకాపా ప్రభుత్వ హయాంలో సున్నా వడ్డీ రాయితీని లక్ష రూపాయలకే పరిమితం చేసి, పావలా వడ్డీని రద్దు చేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉండి సకాలంలో రుణం తిరిగి చెల్లించకపోతే వారికి సున్నా వడ్డీ వర్తించడం లేదు. సున్నా వడ్డీ క్రింద ఏడాదికి రూ.3000 కోట్ల వరకు ఇవ్వాల్సి ఉంటుందని జగన్రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. నిజానికి 2019 నుండి 2022 వరకు రాష్ట్రంలో తీసుకున్న రూ.1,46,261కోట్ల పంట రుణాలకు 4శాతం వైఎస్సార్ సున్నా వడ్డీ లెక్కిస్తే రూ. 5850.44 కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉండగా వైకాపా ప్రభుత్వం వెచ్చించింది కేవలం రూ.653.89 కోట్లు మాత్రమే. అదే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సున్నా వడ్డీ క్రింద రూ.1719.36 కోట్లు చెల్లించి 35 లక్షల రైతన్నలకు లబ్ధి చేకూర్చారు. ఇక ఇన్ పుట్ సబ్సిడీ విషయానికి వస్తే 'మన జగనన్న ప్రభుత్వం' 21.31 లక్షల మంది రైతులకు రూ.1,834.78 అందిస్తే, 'గత చంద్రన్న ప్రభుత్వం' 40 లక్షల మంది రైతన్నలకు అందించిన ఇన్ పుట్ సబ్సిడీ అక్షరాలా రూ.3759.51 కోట్లు. పంటల బీమా ప్రీమియం సొమ్ము చెల్లించకుండా చెల్లించామని అసెంబ్లీని తప్పుదోవ పట్టించిన సమయంలో, ఆర్టీఐ సమాచారంతో అసెంబ్లీలో నేలమీద బైఠాయించి చంద్రన్న నిరసన తెలిపితే, రాత్రికి రాత్రి రూ.590కోట్లు ప్రీమియం చెల్లించిన 'మన' ప్రభుత్వానిదే కిందపడ్డా పైచేయి అందాం. నవ్విపోదురు కాక నాకేటి సిగ్గు అన్నట్లు 'మన ప్రభుత్వం' 41 నెలల్లో రైతన్నలకు అందించిన సాయం రూ.లక్షా 37 వేల 975 కోట్లు అని ఇచ్చిన ప్రకటన మోసపూరితం. రైతులు పండించిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి ఎఫ్?సిఐకి అమ్ముకుంటున్నారు, సొమ్ము కేంద్రం చెల్లిస్తోంది. కానీ ధాన్యం, ఇతర పంటల కొనుగోలుకు దాదాపు రూ.56వేల కోట్లు రైతు సాయం కింద చూపడం హాస్యాస్పదం. ధాన్యం కొనుగోళ్ల సొమ్మును రైతుల కోసం చేసిన ఖర్చుగా చూపించడం దేశ చరిత్రలో ఇదే మొదటిసారి. తెలంగాణలో ఎకరాకు రూ.10వేలు రైతుబంధు పథకం ద్వారా రైతులకు లబ్ధి చేకూరుతుంటే, రైతు భరోసా కింద ఏడాదికి రూ.13,500 ప్రతి రైతు కుటుంబానికి ఇస్తానని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి, ఇప్పుడు కేంద్రం పీఎం కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద ఇస్తున్న రూ.6 వేలు పోగా మిగతా రూ.7,500 మాత్రమే ఇస్తున్నారు. ఇక 'మన' ప్రభుత్వం ఎంతో గొప్పగా చెబుతున్న రైతు భరోసా కేంద్రాలలో అన్నదాతకు భరోసా దక్కడం లేదని రైతు భరోసా కేంద్రాల పనితీరుపై రాష్ట్రవ్యాప్తంగా విజిలెన్స్ బృందాలు విస్తృత తనిఖీల సమయంలో గుర్తించాయి.

ఆర్బికేల ద్వారా అమ్మిన ధాన్యానికి రవాణా చార్జీలు చెల్లించడం లేదని, రాష్ట్రంలో 90శాతం పైగా రైతులు నేటికీ మిల్లర్లకే ధాన్యం అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉందని గమనించారు. గతంలో దేశంలోనే ప్రథమ స్థానం సాధించిన రాష్ట్ర ఆక్వా రైతులు క్రాప్ హాలిడే ప్రకటించే పరిస్థితి దాపురించింది. ఈ కష్టాలు కాకుండా మోటార్లకు మీటర్లు పెట్టినా, 1 హెచ్ పీ మోటారును రూ.233 ఫిక్స్‌డ్ చార్జీలు వేసి రైతు వెన్ను విరచినా, మైక్రో ఇరిగేషన్, బిందుసేద్యం, సూక్ష్మ పోషకాల పంపిణీ, రైతు రథం పథకాలను నిర్వీర్యం చేసినా అది రైతుల పట్ల జగన్రెడ్డికి ఉన్న నిబద్ధత అని నరిపెట్టుకోవాలి. ఆర్భాటంగా రాయలసీమలో శాశ్వతంగా కరువు నివారించాలనే లక్ష్యంతో రాయలసీమ దుర్భిక్ష నివారణ మిషన్ కింద రూ.33,862 కోట్ల భారీ ప్రణాళికతో 23 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, కేవలం రూ.1,650 కోట్లు పనులు చేసి, దానిలో రూ.వెయ్యి కోట్లపైన బిల్లులు చెల్లించనందున కాంట్రాక్టరు పనులు ఆపేసినా 'మన ప్రభుత్వం' గొప్పదే అనుకోవాలి! దేశవ్యాప్తంగా ఉన్న 9,30,93,500 రైతు కుటుంబాలపై సగటున రూ.74,121 రుణభారం ఉంటే, ఆంధ్రప్రదేశ్లో ఉన్న 31,58,700 రైతు కుటుంబాలపై సగటున ఒక్కో కుటుంబం పైనా రూ.2,45,554 మేర రుణభారం ఉంది. అంటే ఏపీ రైతులు 221శాతం అధిక రుణభారాన్ని మోస్తున్నారు. ఇంత భారీస్థాయి తలసరి అప్పు మరే రాష్ట్రంలోని రైతు కుటుంబాలపైనా లేదు. రైతు ఆత్మహత్యలలో దేశంలో మూడవ స్థానం, కౌలురైతు ఆత్మహత్యలలో రెండవ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రైతాంగంలో భరోసా కలిపించాలంటే 'గత ప్రభుత్వం - మన ప్రభుత్వం' అంటూ అసత్యాలు, అర్ధసత్యాలు ప్రచారం చేయటం మానేసి, చిత్తశుద్ధితో సాయం చేయాలి. పంటలకు మద్దతు ధర లభించేటట్లు చర్యలు తీసుకోవాలి. అసత్య ప్రచారాలతోనే రైతులను నమ్మించవచ్చు అనుకుంటే 'మన ప్రభుత్వం' ప్రజాగ్రహ సునామీలో కొట్టుకుపోక తప్పదు.

# నేతలు దోచేస్తుంటే కేంద్ర సంస్థలు చోద్యం చూడాలా?




గతనాలుగైదేళ్ళ నుంచి తెలంగాణలో అధికారంలో ఉన్న నాయకుల చేతుల్లోని కార్పొరేట్ వ్యాపార, విద్య, వైద్య సంస్థల లావాదేవీలు విస్తృతంగా పెరిగాయి. దాంతో వారు పన్నుల పరిధిలో చూపించని డబ్బు, ఆస్తుల గురించి ఇటీవల ఐటీ, ఈడీ అధికారులు సోదాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. తమ విధి నిర్వహణలో భాగంగానే అధికారులు ఈ దాడులు చేస్తున్నప్పటికీ, రాజకీయ వ్యాపారస్థులు జీర్ణించుకోలేకపోతున్నారు. అనేకమంది పాలకపక్ష ముఖ్య నాయకులు ఢిల్లీ లిక్కర్ స్కాములో నిందితులుగా తాఖీదులు అందుకుంటున్నారు. ఢిల్లీ, పంజాబ్, ఇతర రాష్ట్రాల్లో లిక్కర్ ఉత్పత్తిదారులకు డీలర్లు మరింత ప్రయోజనాలు పొందేవిధంగా మద్యం పాలసీని మన రాష్ట్రంలోనే రూపొందించి వందల కోట్ల రూపాయల లావాదేవీలు జరుపుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ స్కామ్ తెలంగాణ నుంచే పురుడు పోసుకొని గంజాయి మొక్కవలె ఇతర రాష్ట్రాలకు విస్తరించిందనే విషయం గమనించాలి. ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీలను ఎండబెట్టి ప్రభుత్వంలో కీలక భాగస్వాములైన కార్పొరేట్ దిగ్గజాలకు ప్రైవేటు రంగంలో లక్షలాదిమంది విద్యార్థులు చదవడానికి కార్పొరేటు జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, యూనివర్సిటీలను సంతర్పణ చేస్తున్నది ఈ రాష్ట్ర ప్రభుత్వం. ప్రజల డబ్బంతా కొన్ని విద్యాసంస్థలకే చేరుతున్నదనేది పచ్చి నిజం. అదేవిధంగా వైద్యరంగంలో కూడా కళాశాలలను, కార్పొరేట్ దవాఖానాలను నాయకుల బంధువులు, కుటుంబ సభ్యులు కలిసి స్థాపించుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఐటీ, ఈడీ లాంటి సంస్థలు కార్పొరేట్ సంస్థలను వదిలిపెట్టి బిచ్చగాళ్ల గుడిసెలు సోదాలు చేయాలా? గతంలో టీడీపీ, కాంగ్రెస్, ఇతర పార్టీల్లో ఉంటూ విద్యా, వైద్య, గ్రానైట్, హౌసింగ్, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు నడిపే కార్పొరేట్ సంస్థల అధినేతలు అధికారాన్ని చేజిక్కించుకోవడానికి తమ సాధన సంపత్తితో పాలక పార్టీలోకి ప్రవేశించారు. అధికారంలో ఉంటే తమ లావాదేవీలు, వ్యాపారాలు నిరాటంకంగా, యథేచ్ఛగా కొనసాగించవచ్చని పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అధికారులను లొంగదీసుకోవడం, అక్రమ సంపాదనకు తెరలేపడం సులభమవుతుందని అధికార పార్టీలో చేరి కీలకమైన స్థానాల్లో అవకాశాలను అందిపుచ్చుకున్నారు. తిలాపాపం తలాపిడికెడు అన్నట్లు అన్ని పార్టీల్లో ఎంతో కొంత ఎదిగిన కార్పొరేట్ నాయకులు వ్యూహాత్మకంగా టీఆర్?ఎస్లో చేరి త్యాగాలు చేసిన నాయకులను, ఉద్యమకారులను బయటకు నెట్టేశారు. కొత్త నీళ్ల రావడంతో పాత నీళ్ల వైదొలిగిపోయినట్లే జరిగింది పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో. గత ఎనిమిదేళ్లుగా తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు, నిరుద్యోగులు, యువత, బీసీ కులాలు, ఆదివాసీలు నిర్లక్ష్యానికి గురయ్యారు. ప్రజలు పాలక పార్టీకి దూరం కావడాన్ని బీజేపీ గమనించింది. ఆ పార్టీ టీఆర్ఎస్ ప్రభుత్వం ఇంతకాలం చేసిన అవినీతి, అక్రమాలను ఏకరువు పెడుతోంది. ముఖ్యంగా పార్టీలు ఫిరాయించిన నాయకులు ప్రభుత్వ అండతో అక్రమ సంపాదనకు తెరతీసి అనేక రకాల దందాలకు పాల్పడుతున్నారని గత రెండు మూడేళ్లుగా మీడియా ద్వారా చర్చకు పెట్టింది. దీంతో అధికార పార్టీపై వ్యతిరేకత ఏర్పడి ఇటీవల ఎన్నికల్లో కొన్ని ఎదురుదెబ్బలు తగిలాయి. నాయకుల వ్యాపార సంస్థలపై కేంద్ర సంస్థలు చేస్తున్న తనిఖీలను తెలంగాణ రాజకీయాలకు ముడిపెట్టడం సబబు కాదు. అక్రమార్కులంతా అధికార పార్టీ అండ చూసుకొని దూకుడు ప్రదర్శిస్తుంటే కేంద్ర సంస్థలు దూకుడు పెంచడంలో తప్పేముంది. బీజేపీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తమపై రాజకీయ కక్షతోటే ఐటీ, ఈడీతో దాడి చేయిస్తున్నదని టీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. తెలంగాణలో చోటు చేసుకుంటున్న పరిస్థితులను నిశితంగా పరిశీలించినట్లయితే తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో ఇసుక, గ్రానైట్, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, ప్రైవేటు కళాశాలలు, మెడికల్ కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, మద్యం వ్యాపారాలు, మెగా కాంట్రాక్టులు, విదేశాల్లో క్యాసినో వ్యవహారాలు, పబ్బుల విస్తరణ, ఎస్టేటుల నిర్మాణం, ఫాంహౌస్ కల్చర్ టీఆర్ఎస్ నాయకులతోనే విస్తరించింది. రాష్ట్ర ప్రభుత్వ అండదండలతోనే ఈ దందాలు చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం గత ఏడేండ్లుగా తగిన చర్యలు తీసుకోవడం లేదనే ఆవేదన తెలంగాణ ప్రజానీకంలో ఉంది. మన రాష్ట్రం నుంచి అనేకమంది లండన్, ఆఫ్రికా, దుబాయిలో ఆస్తులను కూడబెట్టుకుంటున్నా కేంద్రం గుర్తించలేకపోతున్నదనే విమర్శలు కూడా వచ్చాయి. మన తెలంగాణలో ఓటు ధనవంతుల చేతిలో కొనుగోలు వస్తువుగా మారిపోయింది. 2018 శాసనసభ ఎన్నికలు, హుజూరాబాద్, మునుగోడు ఎన్నికల్లో ప్రజాస్వామ్యం ఎలా ఖూనీ చేయబడిందో, అంగడి సరుకుగా మారిందో, ప్రజాప్రతినిధులే నోటుకు ఓటు మార్కెట్ విధానాన్ని ఎంత పకడ్బందీగా అమలుపరిచారో చూశాం. ప్రజాస్వామ్య ఖూనీకి రాష్ట్ర రాజకీయాలు పరాకాష్ఠగా మారాయి. ధనవంతులంతా ఒక్క పార్టీలో చేరి రాష్ట్రంలోని సహజ వనరులు, ఆర్థిక వనరులను దోపిడీ చేస్తూ వైద్య, విద్య, వ్యాపార సంస్థలు, వేలాది ఎకరాల భూములు, ఎస్టేట్లు, ఫామ్హౌస్లు సమకూర్చుకుంటుంటే ఈడీ, ఇన్కంటాక్స్ అధికారులు చోద్యం చూస్తూ ఊరుకోవాలా? అధికారం, దోపిడీ వ్యవస్థలు ఏకమైతే నియంత్ర సంస్థలు చోద్యం చూడాలా? ఉద్యోగులను, సాధారణ వినియోగదారులను, చిరు వ్యాపారులను, చిన్న లఘు పరిశ్రమల యజమానులను ముక్కు పిండి లక్షలాది కోట్ల ఆదాయపు పన్ను, జీఎస్టీ వసూలు చేస్తున్నది కేంద్ర ప్రభుత్వం. ప్రజాధనాన్ని కొల్లగొట్టే కార్పొరేట్ దిగ్గజాలను, రాజకీయ వ్యాపారస్థుల పన్ను ఎగవేతలను ఉపేక్షిస్తున్నదనే ఆరోపణల నుంచి బయటపడేందుకు ఇప్పటికైనా మరింత పకడ్బందీగా పన్ను వసూలు చేయాల్సిన అవసరం ఉంది. కఠినమైన నియంత్రణలతో ఈ కార్పొరేట్ దిగ్గజాల నుంచి లక్షల కోట్ల ఆదాయపు పన్ను, కార్పొరేట్ పన్ను వసూలు చేసినట్లయితే సాధారణ వినియోగదారులపై నిత్యం కత్తి పెట్టి వసూలు చేసే జీఎస్టీ భారం కొంత తగ్గుతుందని కూడా కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తే బాగుండేది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పార్టీల మధ్య రాజకీయ విభేదాలు ఏర్పడినప్పుడే ఇలాంటి ఒత్తిడిలు, తనిఖీలు చేయడం కాదు. అక్రమాలు జరుగుతున్న సంస్థలపై నిరంతరం తనిఖీలు నిర్వహిస్తే రాజకీయ కక్షతో అనే అపవాదులు కూడా మోయాల్సిన అవసరం రాదన్న సంగతి కేంద్ర ప్రభుత్వం గుర్తించాలి. దీంతో రాజకీయాల్లో తిరిగి కొంత నిజాయితీని పునరుద్ధరించడానికి అవకాశం ఏర్పడుతుంది. పేద మధ్యతరగతి ప్రజలకు కూడా రాజకీయాల్లో అవకాశం దక్కుతుంది. ప్రాంతీయ పార్టీలు పాలించిన అనేక రాష్ట్రాల్లో అక్రమ సంపాదన, ఆదాయ పన్ను ఎగవేత, వేలకోట్ల రూపాయల కుటుంబ ఆస్తులు, కుటుంబ, వారసత్వ నిరంకుశ సంస్కృతి ఏర్పడినట్లు గత 30 ఏళ్లలో రాజకీయ చరిత్ర వెల్లడిస్తోంది. ఈ విషయం కేంద్రాన్ని పాలించిన కాంగ్రెస్, బీజేపీ నాయకులకు తెలియనిది ఏమి కాదు. అందుకే ఈ అడపాదడపా సోదాలు, ఈడీ, ఐటీ దాడులు చేయడం వల్ల ప్రజలకు ఒరిగేదేమీ ఉండదనీ, ఇది నిరంతరం నిఘాగా కొనసాగాలని కేంద్రం అర్థం చేసుకోవాలి.

## శ్రీరాం తాతయ్య అధ్వర్యంలో నిర్విరామంగా 134 రోజులుగా కొనసాగుతున్న అన్నా క్యాంటీన్



జగ్గయ్యపేట డిసెంబర్ 7 ప్రజాపాలన ప్రతినిధి: మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో గత 134 రోజులుగా పేదలకి ఆహారాన్ని అందించే గొ ప్ప ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చిన నేప థ్యంలో ఈ అన్నా క్యాంటీన్ ని నిర్వహిస్తూ వస్తున్నా రు. ఈ కార్యక్రమంలో భాగంగాబుధవారం టీడీపి జా తీయ కోశాధికారి జగ్గయ్యపేట నియోజకవర్గం టీడీ పి ఇంఛార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్న క్యాం టీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేసినారుఈ అన్నదాన కార్యక్రమాన్ని శ్రీరాం చినబాబు పద్మనాభుని కుటుం బరావు, చింత వెంకటేశ్వరరావు (బుల్లి), దుగ్గిరాల మ హేష్, కాసినేడి బుజ్జిబాబు,మైనేని రాధాకృష్ణ, కేళి నా గేశ్వరరావు, సాదినేని శేషగిరి, అయిలపోగ వెంకటేశ్వ ర్లు, షేక్ షరీఫ్ ఆధ్వర్యంలో ప్రారంభించారుఈ కా ర్య క్రమంలో కొర్రకుటి రఘువ, బాలాజీ సింగ్, మదినేనీ వెంకట్రావు, గంజనబోయిన శ్రీను, రంగిశెట్టి నగేష్ నా యుడు, ముత్తలారవు, మల్లెల వెంకట్, బోనగిరి కరు ణాకర్ గంజి కొండ, సర్వేపల్లి శ్రీను, మహంకాళీ సుధా కర్, శేఖర్, నగులుమీరా, సైదా, వెంకయ్య మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

## భారీగా బీసీ గర్జనకు తరలి వెళ్లిన వైసీపీ బీసీ కార్యకర్తలు




నందిగామ డిసెంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి:విజ యవాడ ఇందిరాగాంధీ మున్సివల్ స్టేడియంలో వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత %డ% ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న జయ హెూ బీసీ మహాసభకు నియోజకవర్గం నుండి పార్టీ బీసీ ప్రజాప్రతినిధులు -బీసీ నాయకుల వాహనాలను శాసన మండలి సభ్యులు డాక్టర్ అరుణ్ కుమార్ జెం డా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు ఉన్నత స్థానం క ల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని ,బీసీల సంక్షేమం -అభివృద్ధికి వైయ స్ జగన్ ప్రభుత్వం ఎనలేని కృషి చేసిందని తెలిపారు , బీసీల పార్టీగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలిచింద న్నారు , రానున్న రోజుల్లో బీసీలకు మరింత అగ్రస్థా నం దక్కేలా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రె డ్డి జయహెూ బీసీ మహాసభలో నిర్ణయాలు తీసు కుం టారని తెలిపారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు ,నగర పంచాయతీ కౌన్సిల్ సభ్యులు , కో ఆ ప్షన్ సభ్యులు , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నా యకులు ,బీసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణాలకు అనుగుణంగా ఇసుక సరఫరా చేయాలి: జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా



అమలాపురం డిసెంబర్ 07 ప్రజాపాలన ప్రతినిధి.:జిల్లాలో ప్రస్తుతం భవన నిర్మాణాల డిమాండ్ కు అనుగుణంగా ఇసుక సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్సు శు క్లా జిల్లాస్థాయి ఇసుక కమిటీ సభ్యులకు సూచించారు . బుధ వారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర వైస్ చైర్మన్ అధ్యక్షతన నిర్వహిం చారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ప్రైవేటు భవన నిర్మాణాల డిమాండ్ అనుగుణంగా ఇసుక సరఫరా ఉండాలని ఆదేశించారు. మల్కి పురం రాజోలు సఖినేటిపల్లిలలో ఈనెల 12 వ తేదీలోపు రీచ్లు తెరవాలని ఆదేశించారు. పి గన్నవరం మానేపల్లి వై వి పాలెం పాత ఇంజరం గాదెలంక రీచులకు అప్రూవల్ పూర్తయి మైనింగ్ ప్లాన్ ఇవ్వడం జరిగిందని ఇతర ప్లాన్లు రావాల్సిందన్నారు. ఆలమూరు సోంపల్లి రీచులకు అప్రూవల్ అయిందని పర్యావరణ అనుమ తులు రావాల్సిందని అదే విధంగా కపిలేశ్వరపురం ఆలమూరు రాజవరం తాతపూడి రీచులకు పర్యావరణాలు అనుమతులు రావలసిందన్నారు అన్ని స్టాక్ పాయింట్లు లో ఇసుక నిలువలు తప్పనిసరిగా ఉంచాలన్నారు. జిల్లా ఖనిజాభివృద్ధి శాఖలో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ సిబ్బందిని కొంతమం దిని విధుల్లోకి తీసుకోవాలని జెపి వెంచర్ ప్రతినిధి ప్రణయ్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఖనిజాభివృద్ధి శాఖ ఉపసంచాలకులు నరసింహారెడ్డి గోదావరి ప్రధాన పనుల ఈఈ కాశీ విశ్వేశ్వరరావు ఆర్డీవోలు వసంత రాయుడు పి సింధు సుబ్రహ్మణ్యం జేపీ వెంచర్ ప్రతినిధులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మన్య సూక్త హెూమానికి పోటెత్తిన భక్తులు



మచిలీపట్నం టౌన్ : డిసెంబర్ 07 : ప్రజాపాలన విశ్వశాంతి కొరకు నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మి నారాయణ మహా క్రతువు మన్యు సూక్త హెూమము వైభవంగా జరుగుతోంది. త్రిదండి అష్టాక్షరి సంపత్ కుమార రామానుజ జీయరు స్వామీజీ వారి పర్యవేక్షణలో స్థానిక హిందూ కళాశాల ఆవరణలో హెూమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం ప్రత్యేక పూజలు హెూమాలు జరిగాయి. లక్ష్మీదేవికి, ఆంజనేయ స్వామికి తులసీదళార్చన జరిగింది. అనంతరం తదియారాధన (అన్న ప్రసాదం) జరిగింది. సాయంత్రం విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, హెూమాలు, పూర్ణాహుతి, లక్ష్మీదేవికి గాజులతో అలంకరణ, నివేదన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను తిలకించారు. కార్యక్రమాలను హెూమ కమిటీ ప్రతినిధి దేసు అన్నపూర్ణాదేవి, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యుడు మోటమర్రి బాబా ప్రసాద్ పర్యవేక్షించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు తనిఖీలు చేసిన కలెక్టర్ హిమాన్సు శుక్లా



అమలాపురం డిసెంబర్ 07 ప్రజాపాలన ప్రతినిధి.: రైతాంగం ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని ఆర్బీకెల ద్వారా ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయిం చుకొని అధిక ధరలు పొందాలని జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా పేర్కొన్నారు. బుధవారం ఆయన మండల పరిధిలోని భీమనపల్లి, విలసవిల్లి గ్రామాలలో వ్యవసాయ, పౌర సరపరాలు, రెవెన్యూ ,తూని కలు కొలతలు అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. తొలుత భీమనపల్లి రైతు భరోసా కేంద్రంలో రైతులు అధికారులతో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏ విధంగా ధాన్యం సేకరణ ప్రక్రియ చేపట్టిందన్న వివరాలను అధికారులు రైతుల ద్వారా ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్య దళారుల ప్రమేయం లేకుండా నేరుగా ఆర్బికేలు ఆశ్రయించి ధాన్యం నమూనాలను అందించి వారి సూచనలకు అనుగుణంగా దాన్య%శీ% ఆరబెట్టుకుని మంచి గిట్టుబాటు ధరలు పొందాలని రైతులకు పిలుపునిచ్చారు. హమాలీ చార్జీలు ,రవాణా చార్జీలు చెల్లింపులు గూర్చి అధికారులు ఆరా తియ్యగా. హామాల్లి రవాణా చార్జీలు ఎప్పటిక ప్పుడు చెల్లించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. విశాఖప ట్నం వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా రైతులు అప్రమత్తమై అమ్మకానికి సిద్ధపరిచిన తమ కళ్ళాలలోని ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించే ఏర్పాట్లు అధికారులు రైతులు సమన్వయంతో చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం సేకరణ కొనుగోలు ప్రక్రియలు యధావిధిగా కొనసాగించాలని అధికారులకు సూచించారు మండలంలో ఎంత మేర విస్తీర్ణంలో వరి సాగు చేపట్టింది అడిగి తెలుసుకున్నారు ఇంతవరకు హార్వెస్టింగ్ ఎంత మేర విస్తీర్ణంలో జరిగింది అధికారులను అడగగా సుమారు రెండువేల ఎకరాలు పంట విస్తీర్ణం ఉందని ఇప్పటివరకు వేయి ఎకరాలలో హర్వెస్టింగ్ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా అన్ని రకాల చర్యలు పటిష్టం గావించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం విల్లసవిల్లి గ్రామంలో రైతాంగం కళ్ళాలో ఆర బెట్టిన ధాన్యరాశులను ఆయన క్షేత్ర స్థాయిలో నిశితంగా పరిశీలించి వాతావరణ హెచ్చరికలు మూలంగా ధాన్యాన్ని మిల్లులకు తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కాకి నాగేశ్వరరావు, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ కె తులసి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఏ పాపారా వు, డిపిఓ వి కృష్ణకుమారి తూనిక లు కొలకలు శాఖల అధికారి వెంక టేశ్వర్రావు, తాసిల్దార్ ఏ వెంకటేశ్వ రి క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు

## జిల్లాలో జగనన్న గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులకు ఆదేశం



బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్.7: బుధవారం జగనన్న గృహ నిర్మాణాల పనుల పురోగతి పై కలెక్టరేట్ లో అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మెగా గ్రౌండింగ్ క్రింద గృహాలను ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు.జిల్లాలో అధికారులకు కేటాయించిన గృహ నిర్మాణాల లక్ష్యాలను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు మెప్మా నుండి బ్యాంక్ రుణాలను ఇప్పించాలని అధికారులకు చెప్పారు. జగనన్న లే ఔట్స్ లో విద్యుత్, రోడ్లు, త్రాగునీరు, సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.మెప్మా అధికారుల పనితీరు బాగా లేదన్నారు. స్వయం సహాయక సంఘాలకు రుణాలను అందించడములో నిర్లక్ష్యం చేశారన్నారు. జిల్లాలో మంజూరు చేసిన25 జగనన్న లే ఔట్ కాలనీల అర్చిల పనులు వెంటనే మొదలు పెట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో గ్రామీణ గృహ నిర్మాణ పథకం క్రింద 16 వేల గృహల నిర్మాణాలు లక్ష్యంగా ఇచ్చామన్నారు. ఇప్పటికే జిల్లాలో7764 గృహాలు గ్రౌండింగ్ చేయడం జరిగిందని అన్నారు. వారం రోజుల్లో మిగతా గృహాల పనులు ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లాలో గృహ నిర్మాణాల కాలనీల్లో మేరవ పెంచుకోవడానికి ప్రభుత్వం11 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ చెప్పారు. జగనన్న కాలనీల్లో ఎక్కడా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్,మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.రవికుమార్,బాపట్ల మున్సిపల్ కమిషనర్ భాను ప్రాతాప్,గృహ నిర్మాణ శాఖ డి.ఇ.ఇ లు , ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ మతం ఎల్లవేళలా శాంతిని కోరుకుంటుంది: ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు




గోకవరం ప్రజాపాలన ప్రతినిధి: క్రైస్తవ మతం ఎల్లవేళలా శాంతిని కోరుకుంటుందని జగ్గంపేట శాసనసభ్యుడు చంటీబాబు అన్నారు కృష్ణుని పాలెం లో గోపికృష్ణ ఫంక్షన్ హాల్లో జరిగిన ఐక్య క్రిస్మస్ వేడుకలలో ముఖ్య అతిథులుగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటీబాబు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటీబాబు మాట్లాడుతూ ప్రపంచంలోని ఏ మతమైనా శాంతి సౌభాగ్యాలతో ప్రజలు అందరూ జీవనం సాధించాలని కోరుకుంటుదీఅని అన్నారు అదేవిధంగా ప్రపంచంలో అత్యధిక జనాభా గల క్రైస్తవ మతం కూడా శాంతి మార్గంలోని జీవిస్తుందని అన్నారు గోకవరం మండలంలో క్రైస్తవులందరూ ఉమ్మడిగా సమావేశాల్లో శుభకార్యాలు నిర్వహించుకోవడానికి కమ్యూనిటీ హాల్ కావాలని ఇక్కడికి వచ్చిన క్రైస్తవ పెద్దలు కోరుకుంటున్నట్లు తనకే తెలియజేశారని అన్నారు వారందరూ అభిప్రాయాలు ప్రకారం గోకవరంలో ప్రభుత్వపరంగా ఒక క్రైస్తవ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి తగిన చర్యలు చేపడతానని ఆయన సభకు హాజరైన క్రైస్తవులందరికీ హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మరో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గం లో ఉన్న క్రైస్తవ సోదరీ సోదరీమణులందరికీ ఎటువంటి సమస్య ఎదురైనా వాటిని పరిష్కరంచడానికి ఎల్లవేళలా ముందు ఉంటానని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు బిషప్ న్ విజయరాజు . కొమ్మనాపల్లి ప్రతాప్సింహ డాక్టర్ జోహాని హాలో నేను డానియల్ పాల్ ప్రశాంత్ కుమార్ హాలో నేను టాటా విక్టరీ మోజెస్ బాబు కే సుధీర్ కుమార్ ఎం విజయ్ సారధి కే రాజు జి రక్షణ ఆనందం కే విజయ్ కుమార్ జే వరప్రసాద్ మనోహర్ పీ ప్రభుదాస్ ఏ విజయ్ కుమార్ కే జానుబాబు జీ శామ్యూల్ జాన్ పీ అబ్రహం పీ శామ్యూల్ ఎం సునీత. ఎంపీపీ శ్రీవల్లి వీరబాబు జడ్పిటిసి శ్రీరంగా రమేష్ మరియు పాలు గ్రామాల నుండి వచ్చిన పలువురు క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ పల్లా నాగరత్నం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అడతి కార్మికులు



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక ఆర్యాపురం అదతి ఇటీవల 2 డిసెంబర్ 2022 కోరుకొండలో మరణించిన ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు చిత్రపటానికి ఆడతి యూనియన్ అధ్యక్షులు కాకుల వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు కే జోజి మాట్లాడాతు కామ్రేడ్ పల్లా నాగరత్నం 2020 నుండి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. 2 డిసెంబర్ 2022, శుక్రవారం మరణించారు అన్నారుకామ్రేడ్ పల్లా నాగరత్నం ఇంటర్ చదువుతున్నప్పుడు విప్లవ రాజకీయాల వైపు ఆకర్షితరాలైనారు. పిడిఎస్యులో చురుకుగా పనిచేశారు. సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ లో పని చేస్తూ సహచర విప్లవ ప్రజా సంఘ నాయకుడు ప్రస్తుతం అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడిజిల్లా ప్రధాన కార్యదర్శి పల్ల వెంకట్ నాయుడును ఆనాడు ఆమె ఆదర్శ వివాహం చేసుకున్నారు అన్నారు.వారికి ఇరువురు కుమార్తెలు నాగరత్నం మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడారు. భూమిలేని నిరుపేదల కోసం దున్నేవానికి భూమి దక్కాలని పోరాడారు. అనేక కార్మిక పోరాటాల్లో పాల్గొన్నారు. విద్యార్థి దశమించి, మరణించేవరకు కూడా ఆమె తన కోసం, తన స్వార్థం కోసం కాకుండా, ప్రజల కోసం, సమ సమాజం కోసం, దోపిడీ పీడన లేని వ్యవస్థ కోసం రాజీ లేకుండా పోరాడి, తుది శ్వాస విడిచారు అన్నారు. వారి కోరిక మేరకు భౌతిక దేహాన్ని జెఎస్ఎల్ హాస్పిటల్ కి తరలించిగా కళ్ళును కూడా నిడదవోలు ఐ బ్యాంకు ఇచ్చారు అన్నారు.పల్లా నాగరత్నంకు విప్లవ జోహార్లు అర్పిస్తూ ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టు యు జిల్లా అధ్యక్షులు ఏ వి రమణ,అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు జనపల్లి సత్తిబాబు, జిల్లా నాయకులు జి సూరిబాబు, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కోరాడ అప్పారావు, సామిల్ యూనియన్ అధ్యక్షులు లాజర్, హమాలి యూనియన్ నాయకులు పెట్టా నరసింహ రావు కె ఆదినారాయణ, తాతారావు,శీను, ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## గర్జించిన బీసీ జనం



జగ్గయ్యపేట డిసెంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి:వి జ యవాడ పట్టణంలోని తలపెట్టిన బీసీ గర్జనకు నియో జకవర్గ నుంచి భారీగా తరలి వెళ్లారు నియోజకవర్గ వ్యాప్తంగా తరలివెళ్తున్న బీసీ సోదరుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులు మరియు వివిధ రకాల వాహనాల ద్వారా విజయవాడ కు తరలి వె ళుతున్న బీసీ సోదరులు ఉ త్సాహంగా జయహెూ బీసీ అంటూ నినాదాలు చేస్తూబయలు దేరారు,అనంతరం జగ్గయ్యపేట పట్టణం చెరువు బజార్ నందు బీసీ సో దరులు ర్యాలీగా వెళ్లే బస్సులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను జెండా ఊపి ప్రా రంభించారుఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆ కుల శ్రీకాంత్ బాజీ,బీసీ విభాగం అధ్యక్షులు గుంజా లక్ష్మణ్,ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ మొహిద్దిన్, ఎ స్టీ విభాగం అధ్యక్షులు బద్దు నాయక్,ఫిరోజ్ ఖా న్,త స్నీరు నాగేంద్ర,ఎక్సైడ్ భాష,తదితర బీసీ సోద రులు పాల్గొన్నారు.

## లైన్ వారియర్స్ కు జరుగుతున్న శిక్షణా కార్యక్రమంలో నల్లమోతువారి పాలెం ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు



బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్.7: గ్రామీణాభివృద్ధి జి పి డి పి . పై కర్లపాలెం మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచ్ లకు, ఎంపీటీసీ సభ్యులు కు మరియు సచివాలయం లలోని ఫ్రంట్ లైన్ వారియర్స్ కు జరుగుతున్న శిక్షణా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్న నల్లమోతువారి పాలెం ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు. గ్రామాలను అభివృద్ధి చేసుకోవటం లో ప్రజా ప్రతినిధుల పాత్ర ఎంత ఉ ంటుందో అధికారుల పాత్ర కూడా అంతే ఉంటుంది అని తెలియ జేశారు. గ్రామీణాభివృద్ధి మీద జిల్లా పరిషత్ వారి సౌజన్యంతో మండల పరిషత్ కర్యాలయంలో శిక్షణా తరగతులు నిర్వహించటం అభినందనీయం అని తెలియ జేశారు. కార్యక్రమంలో ఎంపీపీ యారం వనజ, జెడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, ఎంపిడిఓ ఎలీషా బాబు, అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు , ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీసీ మహాసభకు తరలిన వైసిపి నాయకులు



గోకవరం ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడలో ఈనెల7వ తారీకు జరుగునున్న జయహెూ బీసీ మహాసభకు గోకవరం మండలం నుండి పలువురు బీసీ నాయకులు వైసిపి నాయకులు తరలి వెళ్లారు గోకవరం మండలంలోని పలు గ్రామాల నుండి తరలివచ్చిన బీసీ నాయకులు గోకవరం పాత బస్టాండ్ వద్దకు చేరుకుని అక్కడ వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వైసీపీకి సంబంధించి బీసీ నాయకులు ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు చింతల అనిల్ ఆధ్వర్యంలో వారంతా కలిసి బస్సులో విజయవాడ తరలి వెళ్లారు ఈ సందర్భంగా బీసీ నాయకులు సుంకర శ్రీవల్లి వీరబాబు మాట్లాడుతూ విజయవాడ జరుగునున్న జయహెూ బిసి మహాసభను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తమ ప్రభుత్వం హాయంలో బీసీలకు చేస్తున్న పలు పథకాలు అభివృద్ధి కార్యక్రమాల కోసం వివరించడం జరుగుతుంది అన్నారు తమ వైయస్సార్ ప్రభుత్వంలో బీసీ సంక్షేమం కోసం ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటుంది అన్నారు ఈ కార్యక్రమంలో మండల ఎంపిటిసిలు సర్పంచులు బిసి నాయకులు పాల్గొన్నారు

## ఉద్యోగుల, ఉపాధ్యాయుల పట్ల వివక్షత, వర్గ వ్యతిరేకత ప్రదర్శిస్తున్నది ప్రభుత్వమే: ఎస్.టి.యు. ధర్నాలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మన్న




మచిలీపట్నం : డిసెంబర్ 07 : ప్రజాపాలన: రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం 13 లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయుల కార్మిక పెన్షనర్ల పట్ల మాటలలో ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెబుతూ చేతల్లో మాత్రం వివక్షత, వర్గ వ్యతిరేకతతో ప్రభుత్వం వ్యవహరిస్తుంది అని ఎస్.టి.యు. రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి తిమ్మన్న విమర్శించారు.రాష్ట్రవ్యాప్తంగా ఎస్టియు పిలుపుమేరకు ఈరోజు కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కోసం మచిలీపట్నం కలెక్టరేట్ వద్ద ధర్నా చౌక్ లో ధర్నా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

జీతాల కోసం ఎదురుచూపులా..??

ఇన్నేళ్లలో 1వ తేదీ కి జీతాలు చెల్లించాలి అని ఉపాధ్యాయులు ఆందోళనలు చేయాల్సి రావడం సిగ్గుచేటు అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలన్నింటినీ మార్చి నెలలోపు చెల్లిస్తామని చెప్పి ఆనాడు రాష్ట్ర మంత్రులు జేఏసీకి హామీ ఇచ్చి మాట తప్పారని., బకాయిల గురించి ఎప్పుడు ప్రశ్నించిన ఆర్థిక పరిస్థితులను సాకుగా చూపుతున్నారని విమర్శించారు. ఉద్యోగులకు హక్కుగా ఇవ్వాల్సిన కరువు భత్యం బకాయిలు చెల్లించకపోవడం కాకుండా దాచుకున్న సొమ్ములను కూడా సంవత్సరాల తరబడి పెండింగ్లో పెట్టడం క్షమార్హం కాదన్నారు.

నిరసనలకు భయపడుతున్న ప్రభుత్వం

సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా చేసే ధర్నాలకు కూడా అనుమతి నిరాకరిస్తూ ఉద్యోగులను వేధింపులకు గురిచేస్తుందని అన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన దాదాపు వేల కోట్ల బకాయిలను తక్షణమే చెల్లించకపోతే డిసెంబర్ 20వ తేదీన విజయవాడలో రాష్ట్ర వ్యాప్త ధర్నాకు ఎస్టియు సిద్ధమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియూ కృష్ణా జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఎం.వి శ్రీనివాస్, పి ఇమ్మానుయేలు, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఎం వి ఎస్ ఎన్ ప్రసాద్, జిల్లా ఆర్థిక కార్యదర్శి కొణతం మాధవరావు, ఇతర రాష్ట్ర నాయకులు కొమ్ము ప్రసాద్, డి చంద్రశేఖర్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు వి బిక్షమయ్య, పలు మండలాల నుండి ఎస్టీయూ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ను కలిసిన జూనియర్ ఒకేషనల్ కాలేజీ యూనియన్ మేనేజ్మెంట్



అమలాపురం డిసెంబర్ 07 ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్ర ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ను ఎపీ జూనియర్ ఒకేషనల్ కాలేజీ యూనియన్ మేనేజ్మెంట్ ఆయనను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎపి ఒకేషనల్ జూనియర్ కాలేజీ మేనేజ్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ మంగళవారం సాయంత్రం అమరావతి సెక్రెటరీ కార్యాలయంలో సీనియర్ ఐఏఎస్ అధికారి రాష్ట్ర ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఒకేషనల్ కాలేజీల మేనేజ్మెంట్ సమస్యలను ఆయనకు వినతిపత్ర రూపంలో తెలియపరిచారు. ఆయన సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కార మార్గాన్ని చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి. శాంతి కుమార్.బి.బాలరాజు ఎన్. నాగేంద్ర ,దేవదానం, డి. వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతకు అండగా కెసీపీ సంస్థ



ఉయ్యూరు, ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 07: ఎనిమిది లక్షల టన్నులు గానుగ ఆడాలనే లక్ష్యంతో కెసిపి సంస్థ ముందుకు సాగుతుందని పరిపాలనమేనేజర్ ఎలమంచి సీతా రామదాసు దాసు తెలిపారు స్థానిక కెసివి చెక్కర కర్మాగారం లో బుధవారం 2022 23 సీజన్ ను పురస్కరించుకొని క్రషింగ్ ప్రారంభించారు ముందుగా సీతారామదాసు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు కెసిపి సంస్థ యొక్క విధివిధానాలు చెరకు పంట జీవనాధారంగా ఉన్న రైతులకు ఎలాంటి సౌకర్యాలు సబ్సిడీ లతో కూడిన యంత్ర పరికరాలు ఎరువులు పురుగుమందులు ఇతర వ్యవసాయ సామాగ్రి అందచేస్తున్నామని తెలిపారు సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గత ఏడాది కంటే ఈ ఏడాది చెరుకు పంట విస్తారంగా సాగిందని రానున్న కాలంలోనూ చెరకు పంటను మరిన్ని ప్రాంతాలకు విస్తరింప చేసి అధిక దిగుబడుల వచ్చేలా అన్నదాతలకు లాభం చేకూరాలని కెసిపి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని వివరించారు కెసిపి సంస్థ ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అన్నదాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ జి ఎం పున్నా రావు, వసంతరావు, పాల్గొన్నారు.

## దమ్ముంటే రండి తేల్చుకుందాం: బర్రే కొండబాబు సవాలు



రాజమహేంద్రవరం, ప్రజాపాలన ప్రతినిధి:పేపర్ మిల్లు నుంచి గోదావరి నదిలో కలుస్తున్న వ్యర్థ జలాలను తాను స్వయంగా తూర్పు లంకకు వెళ్ళి చూసివస్తానని స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్,దళిత నాయకుడు బర్రే కొండబాబు చెప్పారు.బుధవారం ఆయన నేతృత్వంలో వందలాది మంది ఆందోళన కారులుపుష్కరాల రేవులో విశ్వేశ్వర రెడ్డి చేస్తున్న దీక్షా శిబిరానికి తరలి వచ్చారు. అక్కడ ఆయనకు దీక్ష కు మద్దతు పలికారు.అనంతరం అక్కడి నుంచి బయలు దేరి పేపర్ మిల్లు యాజమాన్యం అనుసరిస్తున్న నియంతృత్వ వైఖరి పై పెద్ద పెట్టున నినాదాలు చేశారు. మహిళలంతా నిరసన ప్రదర్శనతో పుష్కరాల రేవు వద్ద గల మహా శివలింగం ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడ పేపర్ మిల్లు డైరెక్టర్ ముఖేష్ జైన్, ఇద్దరు ఉపాధ్యక్షులు సూరారెడ్డి, అక్కినేని జయకృష్ణ దిష్టి బొమ్మలు దగ్ధం చేశారు.శుభ్రమైన మంచినీళ్ళుఇవ్వాలన్న తమ న్యాయమైన కోరికను పక్కదారి పట్టించేందుకు యాజమాన్యం కుట్ర లకు ప్రయత్నిస్తోందని ఈ సందర్భంగా కొండబాబు ఆరోపించారు. పేపర్ మిల్లు వ్యర్థ జలాలను గోదావరి ఎగువన ఉన్న తూర్పు లంక నుంచి ధవళేశ్వరం ఆనకట్ట దిగువకు మళ్ళించాలని డిమాండ్ చేస్తూ గోదావరి పరిరక్షణ సమితి అధ్యక్షుడు టీ.కే . విశ్వేశ్వర రెడ్డిగత 22 రోజులుగా చేస్తున్న దీక్ష బుధవారం 23వ రోజుకు చేరుకున్న విషయం విదితమే. పేపర్ మిల్లు గోదావరిలోకి విడుదల చేస్తున్న వ్యర్థ జలాల గురించి తెలుసుకునేందుకు నిన్న తూర్పు లంకకు వెళ్లిన ప్రముఖ ఇంజనీరు డి.ఎం.ఆర్.శేఖర్ ను సుమారు 250 మంది పేపర్ మిల్లు కాంట్రాక్టు కార్మికులు నిర్బంధించడం పేపర్ యాజమాన్యం కుట్ర గా ఆయన ఆక్షేపించారు.తాను వచ్చే బుధవారం అక్కడికి వస్తానని, దమ్ముంటే కాసుకోండని సవాలు విసిరారు.తామూ,అక్కడ పనిచేస్తున్న కార్మికులంతా ఒకటేనని స్పష్టం చేశారు. పేపర్ మిల్లు మూత పడాలని తాము కోరుకోవడం లేదని తెలిపారు. పేపర్ మిల్లు వ్యర్థ జలాలను కట్టడి చేసి,శుభ్రమైన మంచినీళ్ళు ఇవ్వాలని కోరుతున్నామని చెప్పారు. ఇంజినీరింగ్ వ్యవస్థలో నైపుణ్యం ఉన్న డీ.ఎం .ఆర్ శేఖర్ తూర్పు లంక పర్యటనసదుద్దేశ్యంతో కూడు కున్నదని, కానీ ఆయనను పేపర్ మిల్లు కు వ్యతిరేక మనిషి గా భావించి,నిర్బంధించిన ఘటన దుర్మార్గమని వ్యాఖ్యానించారు.మంచి, చెడు తెలుసుకోకుండా, యాజమాన్యం తన కార్మికులకు తప్పుడు సంకేతాలు అందిస్తూతద్వారా ఉద్రిక్తతలనుపెంచుతోందని ధ్వజమెత్తారు.రసాయన వ్యర్థ జలాలతో ప్రజల ప్రాణాలతో చెలగాట మాడవద్దని సూచించారు.అలాగే నల్లా చానల్ నుంచి గోదావరి లో ×కలుస్తున్న మురుగు నీటిని కూడా ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు.

## 'జయహెూ బీసీ' నినాదంతోనే బీసీల సత్తా చాటాలి

### విజయవాడ మహా సభలో ఎంపీ భరత్



రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి: జయహెూ బీసీ సదస్సు జరుగుతోందంటేనే ప్రతిపక్ష టీడీపీకి చెమటలు పట్టాయని, అటువంటిది ఈ మహాసభకు వచ్చిన బీసీ ప్రజాప్రతినిధులను చూస్తే వారి పరిస్థితి ఎలా ఉంటుందో గ్రహించవచ్చునని వైసీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. బుధవారం విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జయహెూ బీసీ మహాసభకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విచ్చేసిన సభలో ఎంపీ భరత్ స్ఫూర్తివంతమైన, ఉద్వేగపూరితమైన ప్రసంగంతో ప్రతీ ఒక్కర్నీ ఆకట్టుకున్నారు. జయహెూ బీసీ అనే నినాదం ఒక తారకమంత్రమై శక్తీ ప్రవాహమై రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించాలన్నారు. ప్రతిపక్షాల గుండెల్లో దడ పుట్టాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన ఈ డబ్బై అయిదు సంవత్సరాల కాలంలో ఈ రాష్ట్రంలోని ఏ ప్రభుత్వం బీసీల అభివృద్ధిని, సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. జగనన్న నాయకత్వంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక ఈ మూడున్నరేళ్ళలో బీసీలకు ఎంతో మేలు జరిగిందన్నారు. రాష్ట్రంలో 84 వేల మంది బీసీ సోదరులకు పంచాయతీ వార్డు మెంబరు నుండి రాజ్యసభ సభ్యుని వరకూ, అలాగే వివిధ కార్పొరేట్ లలో నియామక పదవులలో సీఎం జగన్ నియమించారన్నారు. రాజమండ్రి పార్లమెంటు చరిత్రలో ఎప్పుడూ బీసీకి ఎంపీ టికెట్ ఏ పార్టీ ఇవ్వలేదని, కానీ మన జగనన్న తనకు టికెట్ ఇచ్చి లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించారని చెప్పారు. ఇంత చిన్న వయసులో బీసీనైన తనను పార్లమెంటులో ఉద్దండుల మధ్య కూర్చోబెట్టారంటే బీసీలపై ఆయనకున్న ప్రేమ, నమ్మకం ఎటువంటిదో అర్థం చేసుకోవచ్చునన్నారు. సంక్షేమ పథకాలు గానీ, రాజ్యాంగ ఫలాలు అందివ్వడంలో కానీ జగనన్నదే పై చేయి అన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం బీసీలను కేవలం ఓట్ల బ్యాంకుగా, వారు పల్లకీలో కూర్చుంటే ఆ పల్లకీ మోసే బోయలుగా మాత్రమే ఉపయోగించుకుంది తప్పిస్తే ఒరగబెట్టిందేమీ లేదన్నారు. చంద్రబాబు, ప్యాకేజీ స్టార్ ఇద్దరికిద్దరూ మళ్ళా ప్రజలను మాయమాటలతో నట్టేట ముంచడానికి సిద్ధమవుతున్నారని, ఇకపై వారి ఆటలు ఎట్టి పరిస్థితుల్లోనూ సాగకుండా బీసీలంతా ఏకతాటిపై ఏకాభిప్రాయంతో సమాధానమివ్వాలన్నారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా జగనన్నను గెలిపించాల్సిన బాధ్యత మనదేనన్నారు. పార్లమెంటులో కూడా బీసీలకు రాజ్యాంగం ప్రకారం జనాభా దామాషాను బట్టి రాజకీయ రిజర్వేషన్లు ప్రకటించాలని డిమాండు చేస్తున్నట్టు ఎంపీ భరత్ తెలిపారు.

## ముంగండ సుబ్బారావు ఆధ్వర్యంలో అంబేద్కర్ 66వ వర్ధంతి. ఘన నివాళులర్పించిన ప్రముఖ న్యాయవాదులు



కాకినాడ రమణయ్యపేట డిసెంబర్ 06 . ప్రజాపాలన.:కాకినాడ జిల్లా కాకినాడ రమణయ్యపేటలో స్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు ముంగండ సుబారావు అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66.వ.వర్ధంతి మహసభను మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా ప్రముఖ న్యాయవాది సలార్ ,రిటైర్డ్ ప్రిన్సిపాల్ పి.చంద్రరావు లు సభకు విచ్చేసినారు.ఈ సందర్భంగా సభాధ్యక్షులు తమ తొలిపలుకులలో అంబేద్కర్ గారు అట్టడుగు వర్గాలకు రాజ్యాంగం ద్వారా కల్పించిన హోక్కులూ ,రిజర్వేషన్లు గూర్చి ,ఆ మహనీయుని జీవితంలో జరిగిన అనేక ఒడుదుడుకులనూ ,ఆయన వాటిని అధికమించిన విధానాన్ని చెప్పారు.మరోవక్తలు పి.చంద్రరావు తమ అధ్భుతమైన ప్రశంగం ద్వారా బాబాసాహేబ్ అంబేద్కర్ చేసిన త్యాగాలు వలనే మనమంతా ఈస్థాయికి వచ్చాం.ఆయన ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్ళవలసిన భాధ్యత ఆయన ద్వారా పలాలను అనుభవిస్తున్న మనపైవుందని చాటిచెప్పారు.ప్రముఖ న్యాయవాది సలార్ ఉపన్యసిస్తూ నేటి మనువాద ప్రభుత్వాలు అంబేద్కర్ కల్పించిన హోక్కులూ ,రిజర్వేషన్లు సక్రమంగా అమలుచేయకుండా ,ప్రజల మెదళ్ళలో కుల ,మత ,ప్రాంత వైషమ్యాలను జొప్పించి ,రాజకీయ లబ్ధిపొందుతూ ,రాజ్యాంగ పలాలను అట్టడుగు వర్గాలకు అందకుండా చేస్తూవున్నాయి.అంబేద్కర్ వాదులమైన మనం ఈ వైషమ్యాలను గమనిస్తూ ,ఎదిరించకపోతే మర్లా మనువాద పరిపాలన చూడవలసివస్తుందనీ ,అంబేద్కర్ జాతికోసం తన జీవితాంతం కష్టపడి పలాలను అంధించాడని,ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు. ప్రస్తుత పరిస్థితులలో అందరూ ఐక్యతతోవుండి పోరాటం చేయకపోతే హోక్కులను కోల్పోతామని హెచ్చిరించారు.ఇంకా పలువురు సీనియర్ సంఘసభ్యులు అంబేద్కర్ గూర్చి మాట్లాడారు.అంబేద్కర్ వాదులు డాక్టర్ కాశి రామారావు ,పెద్దిరాజు ,బొజ్జా అశోక్ మొదలగు ప్రముఖులు మరియు సంఘసంఘ సభ్యులందరూ ఈ సభ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో భాగంగా సభకు విచ్చేసిన వారందరికీ సింహచలంమాష్టారు అల్పాహారంను అందించారు. చివరిగా మోహనరావు మాష్టారు గారి వందన సమర్పణతో సభ విజయవంతంగా ముగిసినది.

## రోడ్లు దుస్థితి పట్టించుకోకుండా పదవి కోసం ఆరాటపడుతున్న బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి



బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్.7.జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ బాపట్ల నుంచి రేపల్లె వెళ్తున్న మార్కెట్ యార్డ్ ఎదురు ఉన్న రోడ్డు దుస్థితి ఇలా ఉన్నది బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి గడప గడపకు అంటూ ఈ ఒక్క ఈ రోడ్ నుంచే వెళుతూ ఉంటాడు ఈ రోడ్డు కోన రఘుపతి కి కనపడలేదు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ఈ ఒక రోడ్డుని వెంటనే బాగు చేయాలని జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన్ ఆదిశేషు త్వర త్వరగా ఈ రోడ్డు పనులు చేయాలని కోన రఘుపతి ని డిమాండ్ చేయడమైనది జనసేన పార్టీ జనసైనికుడు.

## అన్నం సతీష్ ప్రభాకర్ ఆధ్వర్యంలో జరుగుతున్న 41వ అన్నసంతర్పణ ముగింపు సందర్భంగా ప్రత్యేక పూర్ణాహుతి



బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్. 7: బాపట్ల పట్టణంలోని సోమేశ్వర స్వామి దేవస్థానంలో మాజీ శాసన మండల సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ ఆధ్వర్యంలో జరుగుతున్న 41 రోజుల అన్నసంతర్పణ కార్యక్రమం ముగింపు సందర్భంగా ప్రత్యేక పూర్ణాహుతి కార్యక్రమం జరుగుతుంది.ఈ పూజలలో మాజీ శాసన మండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అంబేద్కర్ 66వ వర్ధంతికి ఘన నివాళులు



గోకవరం ప్రజాపాలన ప్రతినిధి: అంబేద్కర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భముగా తూర్పుగోదావరి జిల్లా రంగంపేట మండలంలో ఎస్టి రాజపురం, వడిసలేరు, కోటపాడు గ్రామంలో నిర్వహించిన వర్ధంతి వేడుకలకు మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పి. గగరిన్ , రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్యదర్శి సరుగుడి నాగన్న అనపర్తి నియోజకవర్గం ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దాసరి గోపిగారు రంగంపేట మండల మాల మహానాడు అధ్యక్షులు మట్టాడీ చిన్నారావు కొండా సత్తియ్య బాదంపూడి రవి సారు గుడి థామస్ జోసఫ్ సుబ్బారావు వర రతన్ రాజ్ మాజీ వైస్ ప్రెసిడెంట్ సారుగుడి చిన్న నాగయ్యా దళిత నాయకులు గ్రామ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## తూర్పు కాపుల సంక్షేమానికి విశేష కృషి: రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన తూర్పు కాపుల సంక్షేమానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తున్నట్లు ఏపీ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. నియోజకవర్గ తూర్పు కాపు సామాజికవర్గం నాయకులు బుధవారం ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనము నందు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో తూర్పు కాపు సామాజిక వర్గం ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర జనాభాలో తూర్పు కాపులు అత్యధికంగా 30 లక్షల మంది ఉన్నారని వారికి సామాజికంగా, ఆర్థికంగా ఈ ప్రభుత్వం అండగా నిలిచినట్లు మల్లాది విష్ణు తెలిపారు. తూర్పు కాపుల సంక్షేమానికి ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత ఒక్క సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. జనాభా థామాషా ప్రకారం విరివిగా నిధులు మంజూరు చేయిస్తూ వారి సంక్షేమానికి వినియోగిస్తున్నట్లు తెలియజేశారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని మల్లాది విష్ణు తెలియజేయడంతో సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నాయకులు ఆర్.ఎస్.నాయుడు, మీసాల సత్యనారాయణ, అలుగోలు కరుణాకర్ నాయుడు, ఆర్.వి.చినబాబు, వి.బి.ఆచారి తదితరులు ఉన్నారు.

## వయసుల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన సేగు వెంకటేశ్వర్లు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 07: ఆదర్శనీయులని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం చైర్మన్ జవాజి గంగరాజు అన్నారు.గుడివాడ ఆర్యవైశ్య కళ్యాణ మందిరం స్థాపకులు కీర్తిశేషులు సేగు వెంకటేశ్వర్లు జయంతి కార్యక్రమాన్ని గుడివాడ ఆర్యవైశ్య కళ్యాణ మండపం నిర్వహణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైశ్య ప్రముఖులు సేగు వెంకటేశ్వరరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, పేదలకు నూతన వస్త్రాలను అందించారు. రెండు పర్యాయాలు కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షునిగా సేవలందించడమే కాకుండా ఆర్యవైశ్య కళ్యాణ మందిరం నిర్మాణానికి ఎనలేని కృషి చేసిన సేగు వెంకటేశ్వరరావు ను ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్షుడు జవాజి గంగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కళ్యాణమందిరం అధ్యక్షులు మద్ది మోహన్ రావు, వైస్ ప్రెసిడెంట్ సేగు రామారావు, వైశ్య ప్రముఖులు తిరువీధి శ్రీ రాములు, బొగరపు తిరుపతయ్య, కొనకళ్ళ సీతయ్య, మాటూరి రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## హిందీ పరీక్షలుకు పరీక్షా ఫీజు ఈనెల 15 లోపు చెల్లించవచ్చు

భీమిలి ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 7 :భీమునిపట్నం(న్యూస్ విజన్) ఫిబ్రవరి లో జరగబోయే దక్షిణ హిందీ ప్రచారసభ చెన్నైవారి హిందీ పరీక్షలకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఈనెల 15 లోపు పరీక్షా ఫీజు చెల్లించవచ్చునీ ఆదర్శ హిందీ ప్రేమీమండలి అధ్యక్షులు కె.ఎస్. ఆర్ కృష్ణారావు తెలిపారు. అదేవిధంగా రూ. 10 అపరాధ రుసుం తో ఈనెల 26లోపు చెల్లించవచ్చునీ చెప్పారు. ఈ పరీక్షకు సంబంధించి ఉచిత శిక్షణా తరగతులు భీమిలి పిఎన్ఎం స్కూల్ లో ప్రతీ రెండవ శనివారం,ఆదివారం,పబ్లిక్ సెలవు రోజుల్లో ఉదయం 9 నుంచిమధ్యాహ్నం 1గంట వరకు తరగతులు జరుగుతున్నట్లు చెప్పారు.అదేవిధంగా 20 మంది విద్యార్థులు ఉన్నట్లయితే తగరపువలస ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాల, జివిఎంసి కి సంబంధించిన సామాజిక భవనంలో ప్రధానోపాధ్యాయులు అనుమతితో నిర్వహించనున్నట్లు చెప్పారు. 50 మంది విద్యార్థులు ఉంటే ఆ పాఠశాలకు పరీక్షా కేంద్రం మంజూరు చేయబడునని చెప్పారు.పరీక్షలు ఫిబ్రవరి 12,13 తేదీలలో జరగనున్నట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు 8985647419 నెంబర్ ను సంప్రదించాలనీ తెలిపారు.

## మేడ్ ఫర్ భారత్ ఈ కామర్స్ ఆవిష్కరణలను మరింతగా వృద్ధి చేసేందుకు చర్యలు

గుంటూరు,ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 7: భారత్ యొక్క అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న హైపర్ వాల్యూ ఈ – కామర్స్ ప్లాట్ఫామ్ , షాప్సీ బై ఫ్లిప్కార్ట్ ఎక్కువమంది వినియోగదారులకు సేవలనందించడానికి తమిళ , తెలుగు భాషలలో పరిచయం చేసింది. హెట్రోజీనియస్ ఫ్లిప్కార్ట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అండ్ హెడ్ న్యూ బిజినెస్ ఆదర్శ్ మీనన్ మాట్లాడుతూ " సౌకర్యవంతమైన షాపింగ్ అనుభవాలను పొందడంలో భాగంగా తమ షాపింగ్ అవసరాల కోసం విలువ ఆధారిత ఉత్పత్తుల కోసం వెదికే వినియోగదారుల కోసం ఆ అనుభవాలను అందించడంలో మా అత్యంత కీలకమైన విలువ ప్రతిపాదన దాగి ఉంది . ఈ నూతన భాషలను విడుదల చేయడమన్నది ప్రజలకు సేవలనందించడానికి తోడ్పడనుంది . షాప్సీతో వారి ఈ – కామర్స్ ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారుతుంది . సాంకేతికత మరియు ఆవిష్కరణలపై ఆధారపడి , మేము ఈ తరహా మరిన్ని ఫీచర్లను జోడించనున్నాము. . తెలుగు మరియు తమిళ భాషలలో రీజనల్ యాప్ ఇంటర్ఫేజ్ ప్రారంభించడమననది మా వీక్షకులతో మా బంధం మరింతగా సమృద్ధి చేసుకోవడంలో ఓ ముందడుగు . ఇటీవలనే షాప్సీ యాప్కు గుగూల్ ప్లే బెస్ట్ ఆఫ్ యూజర్స్ ఛాయిస్ అవార్డు లభించడం ఆనందంగా ఉంది " అని అన్నారు.

## విజయవాడలో జరగనున్న జయహో బీసీ సభకు గుడివాడ నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో తరలిన బీసీ శ్రేణులు




గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 07: నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద గుడివాడ జడ్పిటిసి గొళ్ళ రామకృష్ణ ర్యాలీని ప్రారంభించారు.ఎమ్మెల్యే కొడాలి నాని నాయకత్వంలో జయహో బీసీ సభకు పెద్ద సంఖ్యలో తరలి వెళ్తున్నామని జడ్పిటిసి రామకృష్ణ చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా బస్సులు, 20 కార్లలో మండలాల వారీగా , తరలి వెళ్ళినట్లు ఆయన తెలియజేశారు. ర్యాలీలో మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ బీసీ సెల్ కన్వీనర్ చుండూరి శేఖర్, వైసీపీ బీసీ సెల్ నాయకులు జూనియర్ జమదగ్ని, పట్టణ వైసిపి ప్రధాన కార్యదర్శి చింతల భాస్కరరావు, సునీత, సురేఖ, రమీజా నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల బిసి నాయకులు పాల్గొన్నారు. ర్యాలీ ప్రారంభ కార్యక్రమంలో గుడివాడ రూరల్ మండలం వైసిపి అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, నియోజకవర్గ బూత్ కమిటీల ఇన్చార్జ్ కొంకితల ఆంజనేయ ప్రసాద్, సోషల్ మీడియా కన్వీనర్ తోట రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగులపై వేటు అన్యాయం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 7 :ఎన్నికల ముందు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను, కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరణ చేస్తానని, పనికి తగ్గ వేతనం ఇస్తానని చెప్పి ఓట్లు వేయించుకొని గెలిచిన తరువాత ఆయా ప్రభుత్వ రంగాల్లో పనిచేస్తున్న వీరిని తొలగిస్తామని చీకటి జీఓ లు ఇవ్వటం ఏంటని ముఖ్యమంత్రిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు ప్రశ్నించారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ మాటేమిటో గాని, అసలు వారికి ఉద్యోగం లేకుండా చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం అతి దారుణమైనదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వలన రాష్ట్ర వ్యాప్తంగా 2.4 లక్షల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు రోడ్డున పడతారనీ అన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అంధకారంలో బ్రతుకుతున్నారని, ఇప్పుడు వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమయం వచ్చిందని ఎద్దేవా చేశారు. తొలగించిన వారిలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు, టైపిస్టులు, జూనియర్ అసిస్టెంట్ లు, క్లర్క్ లు ఉన్నారని ఇప్పుడు వారు ఎక్కడకు వెళ్ళి పనిచేస్తారని నిలదీశారు. కొత్తగా ఉద్యోగాలు ఉండవు, ఉపాధి అవకాశాలు ఉండవు, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సబ్సిడీ రుణాలు ఉండవు, కుల వృత్తుల వారిని ఆదుకోరు అసలు ఏమి చేద్దామని అనుకుంటున్నారో చెప్పాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. ఇదేనా పాలన తీరు అని ధ్వజమెత్తారు. ఉపాధి లేక, ఉద్యోగాలు లేక యువతను, సామాన్య ప్రజలను రోడ్డున పడేసి ఏమి సాధించాలని అన్నారు. ఒక్క ఛాన్స్ అని అడిగి, అడ్డూ అదుపూ లేని హామీలిచ్చి చివరకు రాష్ట్ర ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారని అన్నారు.

# కార్పొరేషన్ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి బీసీలకు అన్యాయం చేస్తున్న వైసిపి ప్రభుత్వం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 7 (ప్రజా పాలన ప్రతినిధి. )కార్పొరేషన్ నిధులు సబ్ప్లై నిధులను దారి మళ్ళించి బీసీలకు వైసీపీ ప్రభుత్వం అన్యాయం చేస్తుందని నరసరావుపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తీవ్రంగా విమర్శించారు. పల్నాడు జిల్లా బిసి నాయకుల ఆధ్వర్యంలో వైసిపి ప్రభుత్వం వల్ల జరుగుతున్న అన్యాయాన్ని దౌర్జన్యాన్ని ప్రశ్నిస్తూ బుధవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిఅందజేశారు. ముందుగా పల్నాడు జిల్లా టిడిపి కార్యాలయం నుండి పార్లమెంట్ పరిధిలో ఉన్న బిసి నాయకులందరూ మరియు నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ చదలవాడ అరవింద్ బాబుతో కలిసి పాదయాత్రగా బయలుదేరి కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బి.సి నాయకులూ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 50% పైగా జనాభాగా ఉన్న వెనుకబడిన తరగతులు బీసీ కు గత మూడున్నర సంవత్సరాల నుండి తీవ్రమైన అన్యాయం జరుగుతున్నది చేతి వృత్తులు, కుల వృత్తులు చేసుకుంటూ జీవనం పొందే బీసీల అభివృద్ధి, పురోభివృద్ధి మృగ్యమైపోయిందన్నారు. బీసీలు హక్కుగా పొందాల్సిన సబ్ ప్లాన్ నిధుల నుండి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల వరకు ప్రతి అంశంలో నిరాధరణకు, దగాకు గురవుతున్నాయని, 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని, పైగా కార్పొరేషన్, సబ్ప్లై నిధుల్ని మళ్లించి బీసీలకు అన్యాయం చేశారన్నారు. ఇది ఇలాగే కొనసాగినట్లయితే బీసీల కోసం తెలుగుదేశం పార్టీ నిరంతరం పోరాడుతూనే ఉంటుందన్నారు.జనాభా దామాషా ప్రకారం 56 బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించి, ఖర్చు చేయాలి. షరతులు లేకుండా విదేశీ విద్య పథకాన్ని కొనసాగించాలి.ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ క్రమశిక్షణ సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, ఎచ్ ఆర్ డి సభ్యులు వల్లెపు నాగేశ్వరరావు, రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు నల్లమేకల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్, బీసీ (రజక) సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గుర్రపుశాల రామకృష్ణా, బీసీ (దాసరి) సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ తుపాకుల అప్పారావు, బీసీ (బట్రాజుల) సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ ప్రసన్నాంజనేయులు, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి మద్దిబోయిన శివ, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు, రాష్ట్ర మైనారిటీ నాయకులు షేక్ మిరావాలి, టిడిపి పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు నల్లమేకల సాంబ శివరావు, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు మున్నా రాంబాబు, ప్రధాన కార్యదర్శి ఓర్సు ఆనంద్, నరసరావుపేట నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు తిరుమలకొండ నరసింహారావు, స్టేడియం మాజీ ఇంచార్జ్ జిలాని మాలిక్, ములకలూరు బాషా తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్య మిత్రా లకు ...ఉద్యోగ భద్రత కల్పించాలి




పల్నాడు జిల్లా. నరసరావుపేట .డిసెంబర్ 7 (ప్రజా పాలన ప్రతినిధి.) రాష్ట్రంలోని నవరత్నాల్లోకభాగమైన డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకములు పనిచేస్తున్న ఆరోగ్య మిత్రాలు పల్నాడు జిల్లా కలెక్టర్ ఆఫీసులో స్పందన హాల్లో ఆరోగ్య మిత్రాల సమస్యల గురించి జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ కి ఆంధ్రప్రదేశ్ దళిత గిరిజన ఆరోగ్య మిత్రాల కాంటాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి జాయింట్ కలెక్టర్ కి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగినది . సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించిన జాయింట్ కలెక్టర్ కి ఈ పథకంలో గత 16 సంవత్సరాల నుంచి పని చేస్తున్నామని ఇప్పటివరకు మాకు ఒక క్యాడర్ లేదు సమాన పనికి సమానమే అతనికి ఇవ్వాలని అదేవిధంగా మా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈవో మరియు హెల్త్ సెక్రటరీ వారితో మాట్లాడి మాకు రావాల్సిన కేడర్ ఉద్యోగ భద్రత సమాన పనికి సమాన వేతనం మరియు వివిధ హాస్పటల్ లో పనిచేస్తున్న ఆరోగ్యమిత్రాలకు ఆరోగ్యశ్రీ కేసులు కింద ఇన్సెంటివ్ ఇప్పించాలని కొరెరారు. జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ ఇది రాష్ట్రస్థాయి సమస్య కాబట్టి మీ సమస్యలను ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈఓ తో మాట్లాడి నా వంతు నేను ప్రయత్నం చేసి మీకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగినదని తెలిపారు. మా కుటుంబంలో తల్లిదండ్రుల పెన్షన్, అమ్మ ఒడి, విద్యా దీవెన ఒంటి సంక్షేమ పథకాలు తీసి తీసివేయడం జరిగినదని వాటిని మరల పునర్ధించాలని విన్నవించడం జరిగింది దూర ప్రాంతాల నుండి వచ్చే మిత్రులకు టిఏడిఏ సౌకర్యం కల్పించాలని చనిపోయిన ఆరోగ్య మిత్రులకు కుటుంబాలకు 10 లక్షల ఎక్స్గ్రేషన్ చెల్లించాలని ఆ కుటుంబంలోని ఒక వ్యక్తికి ఆప్కాస్ లో జాబు కల్పించాలని మొదలైన డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కాకాని అప్పారావు, జిల్లా అధ్యక్షుడు హుస్సేన్, కార్యదర్శి గుడిసె అనిల్, నాగేశ్వరరావు, సుదర్శన్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## వీర జవాన్లకు వందనం సమర్పించి, వారి కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు సాయుధ దళాల పతాక దినోత్సవం: జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా




మచిలీపట్నం : డిసెంబర్ 07 : ప్రజాపాలన వీర జవాన్లకు వందనం సమర్పించేందుకు వారి కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు సాయుధ దళాల పతాక దినోత్సవ ముఖ్య ఉద్దేశమని కృష్ణాజిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు.బుధవారం సాయంత్రం ఆయన కలెక్టర్ బంగ్లాలో సాయుధ దళాల పతాక దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల సైనిక సంక్షేమ అధికారిణి సర్జన్ లెఫ్టినెంట్ కమాండర్ కళ్యాణ వీణ.కె ( రిటైర్డ్ ) కలెక్టర్ కు పతాక నిధి జెండాను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలోని సైనికులకు, మాజీ సైనికులకు, వారి కుటుంబ సభ్యులకు సాయుధ దళాల పతాక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారత సైనిక దళాలు, మొక్కవోని దీక్షతో చూపిన దేశభక్తి, సాహసం, త్యాగాలపై దేశం గర్విస్తోందని, పాకిస్థాన్, చైనా యుద్ధ సమయాల్లో, కార్గిల్ యుద్ధంలో ప్రకృతి వైపరీత్యాల సమయంలో సైనికుల ధైర్య సాహసాలు, తెగువకు జాతి యావత్తు గర్విస్తోందన్నారు. సాయుధ దళాల నిధికి ఆయన తన తొలి విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా మాట్లాడుతూ, సాయుధ దళాలు దేశరక్షణ కొరకు అహర్నిశలు చేస్తున్న కృషి, శత్రువుల బారినుండి దేశాన్ని రక్షిస్తూ వారు చేసిన త్యాగాలు గుర్తు చేసుకుంటూ, వారి కుటుంబాలకు మనము అండగా నిలబడాల్సిన ముఖ్యమైన రోజని అన్నారు ఎంతో మంది సైనికులు దేశ రక్షణలో తమ ప్రాణాలు తృణప్రాయింగా అర్పించారన్నారు. మనందరి రక్షణ కోసం ఎన్నో త్యాగాలు చేసిన సైనికుల కోసం ఈ పతాక పతాక నిధికి అధికారులు, ఉద్యోగులు, ప్రజలు విరివిగా విరాళాలు అందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘ సభ్యులు, మచిలీపట్నం సైనిక సంక్షేమ సంఘ అధ్యక్షులు గాడెల్లి వసంతరావు, ముఖ్య కార్యదర్శి శరత్ బాబు, కార్యనిర్వహణ కార్యదర్శి ఎన్. వాల్టర్స్ , వై. లక్ష్మణ రావు, జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివక్ష నుంచి విముక్తికి మార్గం అంబేద్కరిజం మాత్రమే: బహుజన సేవా సమితి



నందిగామ డిసెంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి:బహుజన సేవా సమితి–నందిగామ నియోజకవర్గ శాఖ ఆ ధ్వర్యంలో, డా.బి.ఆర్.అంబేద్కర్ 66వ,వర్ధంతి సభ నందిగామ లో స్థానిక యాదవబజారు నిర్వహించారు సభకు బహుజన సేవా సమితి జిల్లా అధ్యక్షులు ప్రత్తి పాటి సూర్యం అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథి గా ఆంధ్రా బ్యాంక్ విశ్రాంత ఏ.జి.ఎమ్. బాబూజీ పా ల్గొని మాట్లాడుతూ,దేశంలో పీడనకు గురౌతున్నస్త్రీలు ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీలు,అగ్రకుల పేదలకు అం బేద్కరిజం విముక్తి మార్గం చూపుతుందన్నారు.విశిష్ట అతిథులు కె.జడ్.ఎస్ కుమార్ మరియు పెసరమల్లి శేఖర్ రావు హాజరైనారు.వక్తలు మాట్లాడుతూ, భార తీయ సమాజంలో ఉన్న అన్నివిధాల ఆర్థిక, సామా జిక, రాజకీయ అసమానతలను నిర్మూలించి సమ స మాజాన్ని స్థాపించేందుకు అంబేద్కర్ తత్వశాస్త్రం జ్ఞా న ఆయుధంగా ఉపకరిస్తుందని అన్నారు.ఆయన తన జీవిత కాలంలో అనేక ఒడిదుడుకుల నెదుర్కొ ని, అనేక పోరాటాలు చేసి, ఎన్నో హక్కులు సాధిం చా రని, ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు కోరారు.ఈకార్యక్రమంలో దళి త చైతన్య వేదిక నాయకులు కన్నెగంటి సజ్జనరావు ,జాషువా ఫౌండేషన్ నాయకులు కోట రవీంద్ర నా ధ్,ప్రభుదాసు, స్నేహాక్లబ్ నాయకులు జాన్ మత్తయ్య గారు, పూలే–అంబేద్కర్ రాజ్యాధికార సమితి నాయ కులు యరగొర్ల రామారావు, అంగడాల పూర్ణ చంద్ర రావు, దుగ్గిరాల చిన్నప్ప, పత్తిపాటి నయన్ కుమార్, ఆఫ్ ఆద్మీ పార్టీ నాయకులు ఐలపోగు భాస్కర రావు, కురగంటి హనుమంత రావు, బహుజన సమాజ్ పార్టీ నాయకులు దాసరి కృష్ణ, దున్న కోటేశ్వర రావు,బ హుజన సేవా సమితి–నాయకులు గద్దం రవీంద్ర, అ శోక్,బి.రాజశేఖర్, కోట తంబి, సురేష్, కామేష్, రామా రావు లు పాల్గొన్నారు.

## జనసేన పిఎను కలిసిన జనసేన నాయకులు



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 7 :జనసేన ఇంచార్జి పంచకర్ల సందీప్ ఆద్వర్యం లో జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ పిఏ అంజిబాబు జనసేన నాయకులు మర్యాద పూర్వకంగా కలిసినట్లు జనసేన నాయకులు నీలాపు శంకర్ రెడ్డి తెలిపారు. విశాఖ పనిమీద వచ్చిన అంజిబాబు ను వైఎంసిఏ హోటల్ లో పంచకర్ల సందీప్ తో నాయకులు కలిసి ఆయనకు సాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం భీమిలి లో వున్న కొని సమ్యసలు గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నీలాపు శంకర్ రెడ్డి,నాయకులు పాల్గొన్నారు.

## సకాలంలో ఉద్యోగులకు జీతాలు అందించలేని వైసీపీ ప్రభుత్వం: ఇదేమి కర్మ మన రాష్ట్రానికి ! బండారు



ఆలమూరు డిసెంబర్ 07 ప్రజాపాలన ప్రతినిధి.: సకాలంలో ఉద్యోగులకు జీతాలు అందించలేని ప్రభుత్వం, వైసీపీ ప్రభుత్వం. రాష్ట్రంలో అభివృద్ధి అనేది లేకుండా చేసి, ఆదాయాన్ని కోల్పోయేలా చేసింది..గ్రామాల్లోనూ వసతులు లేకుండా చేశారు.. అసంపూర్తి నిర్మాణాలను గాలికి వదిలేసారు..రంగులు వేయడం తప్ప ఈ ప్రభుత్వం సాధించింది ఏమీ లేదు..అంటూకొత్తపేట నియోజక వర్గం ఆలమూరు మండలం చొప్పెల్లలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం బుధవారం కొత్తపేట మాజీ శాసనసభ్యులు బండారు సత్యానందరావు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 6వరోజు నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఇంటింటికి తిరిగారు. వీధుల్లో పలు సమస్యలు స్థానికులనుండి అడిగి తెలుసుకున్నారు. రహదారులు లేక పడుతున్న ఇబ్బందులను గ్రామస్తులు వివరించారు.చొప్పలలో 50 లక్షలు వ్యయంతో నిర్మించ తలపెట్టిన కాపు కళ్యాణ మండపం ఎక్కడికక్కడ వదిలేశారు అన్న విషయాన్ని గ్రామస్తులు ఆయనకు వివరించారు..ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ ఎక్కడ చూసినా స్థలాలు, రహదారులు ఆక్రమణలకు గురైన విషయాలు తమ దృష్టికి వస్తున్నాయన్నారు. ఆక్రమణలు చేసి డబ్బు సంపాదించడమే వైసీపీ నాయకులు లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. కబ్జాలే తప్ప వారికి అభివృద్ధి పట్టడడం లేదని ఎద్దేవా చేశారు. బీసీ లను మోసం చేయడమే కాకుండా బీసి గర్జనలని చెప్పి, వారిని నయవంచనకు గురి చేస్తున్నారని విమర్శించారు.ప్రశ్నించిన వారిపై దాడులు, కేసులు పెట్టి భయాందోళనకు గురి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మెర్ల గోపాలస్వామి, బల్ల హరి, వంటిపల్లి సతీష్, రామనుజుల శేషగిరిరావు, సలాది నాగేశ్వరరావు, ఈదల నల్లబాబు, సకుమళ్ళ రాముడు, నైనాల శ్రీరామ చంద్రమూర్తి, జంపోలు వెంకట్రావు, ఆకుల అన్నవరం, బొడపాటి మారుతి, మద్ది పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి తరలి రండి....



దాచేపల్లి ప్రజాపాలన న్యూస్....: తొమ్మిదో తారీఖున నూతన ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు అలాగే రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు పి రాకేష్ రెడ్డి, జంగా గౌతమ్, శ్రీమతి సుంకర పద్మశ్రీ,, షేక్ మస్తాన్ వలి విజయవాడలోని బెంజ్ సర్కిల్ లోని వేదిక కళ్యాణ మండపంలో మధ్యాహ్నం ఒంటిగంటకు పదవీ బాధ్యతలు స్వీకరిస్తారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జానీ అన్నారు. ఈ కార్యక్రమానికి గురజాల నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా కరాలపాటి జానీ నాయకులను, కార్యకర్తలను కోరారు.

# ధమాకా రవితేజ హ్యాట్రిక్ ఫ్లాపుల నుంచి తప్పిస్తుందా..!



క్రాక్ హిట్ తో కెరీర్ లో మంచి ఊపు తెచ్చుకున్న మాస్ మహరాజ్ రవితేజ ఆ మూవీ తర్వాత మళ్లీ వరుసగా రెండు ఫ్లాప్ సినిమాలు తీశాడు. ఖిలాడి రామారావు ఆన్ డ్యూటీ ఈ రెండు సినిమాలు భారీ అంచనాలతో వచ్చి బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టాయి. ముఖ్యంగా ఈ ఏడాదే ఆ రెండు సినిమాలు రిలీజై అపజయాన్ని అందుకున్నాయి. అయితే ఈ ఇయర్ రవితేజ 3వ సినిమా కూడా రిలీజ్ చేస్తున్నారు. ఫలితాలతో సంబంధం లేకుండా రవితేజ సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం నక్కిన త్రినాథరావు డైరక్షన్ లో ధమాకా మూవీ చేస్తున్నారు రవితేజ. ఈ సినిమాలో రవితేజ సరసన కన్నడ భామ శ్రీ లీల హీరోయిన్ గా నటిస్తుంది. సినిమా చూపిస్త మావ నేను లోకల్ సినిమాలతో ప్రతిభ చాటిన త్రినాథ రావు నక్కిన ధమాకాని కూడా అదే రేంజ్ ఎంటర్టైనర్ మూవీ గా తెరకెక్కిస్తున్నారని తెలుస్తుంది. ఈ ఏడాది రవితేజ నుంచి వస్తున్న 3వ సినిమా కాగా ఆల్రెడీ బ్యాక్ టు బ్యాక్ ఫ్లాపులు ఇచ్చిన రవితేజ ఈ మూవీతో హిట్ ట్రాక్ ఎక్కాలని చూస్తున్నాడు. 2021లో క్రాక్ తో హిట్ అందుకున్న రవితేజ ఆ మూవీకి ముందు కూడా నాలుగు వరుస ఫ్లాపులు అందుకున్నాడు. టచ్ చేసి చూడు నేల టికెట్ అమర్ అక్బర్ ఆంటోని డిస్కో రాజా ఇలా వరుస సినిమాలతో నిరాశపరుస్తూ వచ్చాడు. వరుస ఫ్లాపులు వచ్చినా మరింత ఫోర్స్ తో రవితేజ క్రాక్ తీశాడు. ప్రస్తుతం అదే విధంగా రెండు ఫ్లాపులు వచ్చినా ధమాకాతో హిట్ కొట్టాలని కసిగా ఉన్నాడు రవితేజ. డిసెంబర్ 23న రిలీజ్ అవుతున్న ధమాకా మూవీతో ఈ ఏడాది భారీ సినిమాల రిలీజ్ హంగామా ముగిసినట్టే. ఆర్.ఆర్.ఆర్ కాకుండా ఈ ఏడాది భారీ అంచనాలతో వచ్చిన సినిమాలు ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. ముఖ్యంగా రాధే శ్యాం ఆచార్య ఇలా మెగా మూవీస్ అన్ని బాక్సాఫీస్ దగ్గర డీలా పడ్డాయి. కొద్దిపాటి అంచనాలతో వచ్చిన సినిమాలు విజయాలను అందుకున్నాయి. ఈ ఇయర్ లో మీడియం బడ్జెట్ తో వచ్చిన సినిమాలు కూడా అలరించాయి. డీజే టిల్లు బింబిసార కార్తికేయ 2 సీతారామం మేజర్ హిట్ 2 లాంటి సినిమాలు టాలీవుడ్ కి హిట్ జోష్ ఇచ్చాయి. మరి రవితేజ ధమాకా ఈ హిట్ లిస్ట్ లో చేరుతుందా లేక రవితేజ ఫ్లాపుల లిస్ట్ లో హ్యాట్రిక్ అవుతుందా అన్నది చూడాలి.

## మన స్టార్ కి అంతర్జాతీయ వేదికపై అరుదైన ఘనత



బాలీవుడ్ హీరోలు మరియు హీరోయిన్స్ ఈ మధ్య కాలంలో అంతర్జాతీయ వేదికలపై తెగ సందడి చేస్తున్నారు. ముఖ్యంగా సినిమా వేడుకలు మరియు అవార్డు వేడుకలు జరుగుతున్న సమయంలో ఇండియన్ సినీ సెలబ్రెటీలకు కచ్చితంగా ఆహ్వానం దక్కుతుంది. ఆస్కార్ వంటి అత్యున్నత పురస్కారం యొక్క వేడుకలో కూడా ఇండియన్ సెలబ్రెటీలకు ఎంట్రీ లభిస్తుంది. ఇలాంటి సమయంలో మరో అంతర్జాతీయ స్థాయి వేదికపై మన బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకునే కు సందడి చేసే అవకాశం దక్కింది. ప్రపంచ మొత్తం ఎంతో ఆసక్తిగా చూస్తున్న ఫిఫా వరల్డ్ కప్ ట్రోఫీని ఆవిష్కరించే అవకాశం ఎంతో మంది హాలీవుడ్ ప్రముఖులకు గతంలో లభించింది. మొదటి సారి దీపికా కు ఈ ఛాన్స్ దక్కింది. ఖతార్ లో జరుగుతున్న ఫిఫా ప్రపంచ కప్ ట్రోఫీ ని ఆవిష్కరించేందుకు రావాల్సిందిగా దీపికా కు ఆహ్వానం అందింది అంటూ సమాచారం అందుతోంది. అత్యంత రద్దీగా ఉండే ఖతార్ లోని అంతర్జాతీయ స్థాయి స్టేడియంలో ఈ ఆవిష్కరణ జరుగబోతున్నట్లుగా తెలుస్తోంది. హీరోయిన్ గా ఇప్పటికే బాలీవుడ్ ను దాటి హాలీవుడ్ వరకు వెళ్లిన దీపికా పదుకొనే ఈ వేడుకలో సందడి చేయడం ద్వారా మరింతగా హాలీవుడ్ లో ప్రాచుర్యం పొందే అవకాశం ఉంది. ప్రస్తుతం సర్కస్ సినిమా తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయిన దీపిక పదుకునే మరో వైపు ప్రభాస్ తో ప్రాజెక్ట్ కే సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే.

## యంగ్ హీరో పెళ్లి ప్లానింగ్ ఇలా!




బాలీవుడ్ కి ఉవ్వెత్తున దూసుకొచ్చాడు కార్తీక్ ఆర్యన్. తొలి సినిమా ప్యార్ కా పంచనామాతో సక్సెస్ అందుకుని నటుడిగా ఒక్కసారిగా బిజీ అయ్యాడు. అటుపై తొలి హిట్ కి సీక్వెల్ చేసి సైతం విజయం ఖాతాలో వేసుకున్నాడు. అటుపై వరుస విజయాలు యంగ్ హీరో రేంజ్ ని మార్చేసాయి. ఇటీవలే భూల్ భులయ్యా-2 తో భారీ సక్సెస్ ఖాతాలో వేసుకున్నాడు. స్టార్ హీరోలంతా ఫెయిలైన వేళ కార్తీక్ ఆర్యన్ మాత్రం సక్సెస్ అందుకుని బాలీవుడ్ పరువును నిలబెట్టిన హీరోల జాబితాలో నిలబడ్డాడు. దీంతో యంగ్ హీరో మరింత బిజీ అవుతున్నాడు. ప్రస్తుతం రోహిత్ ధావన్ దర్శకత్వంలో షెహ్ జాదా.. సమీర్ విద్వాన్స్ దర్శకత్వంలో సత్య ప్రమ్కి కథ చిత్రాల్లో నటిస్తున్నాడు. యంగ్ హీరో సక్సెస్ నేపథ్యంలో రెండు సినిమాలపై భారీ అంచనాలున్నాయి. వచ్చే ఏడాది ఇవి ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. అయితే 32 ఆర్యన్ ఇంకా పెళ్లి చేసుకోలేదు. జీవితంలోకి ఇంకా భాగస్వామిని ఆహ్వానించలేదు. మరి ఆ ఘట్టం ఎప్పుడు చోటుచేసుకుంటుందని ప్రశ్నిస్తే....ప్రస్తుతానికి పెళ్లి ఆలోచన లేనట్లు తెలిపాడు. వృత్తిగత జీవితంపై నే శ్రద్దపెట్టినట్లు.... పెళ్లి పై ఎలాంటి ప్లానింగ్ కూడా లేదని తెలిపాడు. దీన్నీ బట్టి కార్తీక్ ఆర్యన్ ఇప్పట్లో పెళ్లిచేసుకునే వాడిలా కనిపించేదు. అలాగని సింగిల్ అయితేకాదు. గతంలో చాలాసార్లు మింగిల్ అయ్యాడు. కొన్నా ళ్లపాటు కృతి సనన్ తో డేటింగ్ చేసాడు. అటుపై సైఫ్అలీఖాన్ కుమార్తె..నటి సారా అలీఖాన్ తోనూ చెట్టాపట్టాలేసుకుని తిరిగాడు. సారాని పెళ్లి చేసుకుంటాడని బాలీవుడ్ మీడియాలో కథనాలొచ్చాయి. కానీ ఆ బంధం ఎంతో కాలం కొనసాగలేదు. ప్రస్తుతానికి సింగిల్ గానే ఉంటున్నా? మనసుకు నచ్చిన అమ్మాయి తారసపడితే మళ్లీ ప్రేమ ప్రయాణం షరా మామూలే. మరి 32 ఏళ్ల హీరో పెళ్లి వార్త ఎప్పుడు చెబుతాడో ? అలా కాకుండా సల్మాన్ ఖాన్ లా బాలీవుడ్ లో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిరల్ లా సాగిపోతోడా? చూడాలి.

## హాలీవుడ్ ప్రేక్షకుల ముందుకు 'కాంతార'





కన్నడంలో 20 కోట్ల లోపు బడ్జెట్ తో రూపొందిన కాంతార సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. కన్నడం లో విడుదల అయ్యి మంచి విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో హిందీ.. తమిళం మరియు తెలుగు లో కూడా డబ్ చేసి విడుదల చేయడం జరిగింది. విడుదల అయిన ప్రతి చోట కూడా భారీగా కలెక్షన్స్ నమోదు అయ్యాయి. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు రూ. 400 కోట్ల రూపాయలు ఈ సినిమా రాబట్టింది. ప్రస్తుతం ఈ సినిమా ఓటీటీ లో స్ట్రీమింగ్ అవుతోంది. అమెజాన్ ప్రైమ్ ద్వారా సౌత్ ఇండియన్ ప్రేక్షకులకు అందుబాటులో ఉన్న కాంతార సినిమాను త్వరలో హిందీలో కూడా స్ట్రీమింగ్ చేయబోతున్నారు. హిందీ వర్షన్ ను అమెజాన్ లో కాకుండా నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ చేయబోతున్నారు. అందుకు సంబంధించిన వార్తలు వస్తున్నాయి. ఇదే సమయంలో కాంతార సినిమాను ఇంగ్లీష్ లో కూడా స్ట్రీమింగ్ చేసేందుకు నెట్ ఫ్లిక్స్ వారు రైట్స్ ను కొనుగోలు చేశారు అనే వార్తలు వస్తున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం జనవరి నుండి ఇంగ్లీష్ వర్షన్ లో కాంతార సినిమా ను అందుబాటులో ఉండబోతున్నట్లు తెలుస్తోంది. హిందీలో స్ట్రీమింగ్ ఎప్పుడెప్పుడు అవుతుందా అంటూ నార్త్ ఆడియన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక ఇంగ్లీష్ లాంగ్వేజ్ లో కాంతార సినిమా ను హాలీవుడ్ ప్రేక్షకులు చూస్తారా అనేది అనుమానంగా ఉంది. ఇండియన్ సినిమాలు ఇంగ్లీష్ లో డబ్ అవ్వడం చాలా తక్కువగా జరుగుతూ ఉంటుంది. యూనివర్శిల్ సబ్జెక్ట్ అవ్వడం వల్ల కాంతార సినిమా అన్ని భాషల్లో విడుదల అయ్యి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. కనుక ఇంగ్లీష్ లో కూడా తప్పకుండా భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుందనే నమ్మకం ను రిషబ్ శెట్టి టీమ్ వ్యక్తం చేస్తున్నారు.

## భోళా శంకర్ లో మిల్కీ బ్యూటీ పాత్ర అంతేనా..?



మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న వేదాళం రీమేక్ 'భోళా శంకర్' సినిమా ఇప్పటికే విడుదల అవ్వాల్సి ఉన్నా కూడా కొన్ని కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. మెహర్ రమేష్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా షూటింగ్ ప్రారంభం అయ్యి చాలా రోజులు అయ్యింది. చాలా మంది ఈ సినిమా షూటింగ్ పూర్తి అయ్యి ఉంటుందని భావిస్తున్నారు. ఆ మధ్య ఈ సినిమా గురించి రకరకాలుగా పుకార్లు షికార్లు చేశాయి. అసలు ఈ సినిమా ఔట్ పుట్ విషయంలో చిరు సంతృప్తిగా లేకపోవడంతో అటకెక్కించారు అనేది ఆ పుకార్ల సారాంశం. కానీ ప్రస్తుతం చేస్తున్న వాల్తేరు వీరయ్య సినిమా హడావుడి పూర్తి అయిన తర్వాత భోళా శంకర్ సినిమా ను చిరంజీవి పూర్తి చేసే ఉద్దేశ్యంతో ఉన్నాడని తెలుస్తోంది. భోళా శంకర్ సినిమా మెజార్టీ షూటింగ్ పార్ట్ పూర్తి అయ్యింది. కొన్ని పాటలు మరియు సన్నివేశాలు మాత్రమే బ్యాలెన్స్ ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాలో మిల్కీ బ్యూటీ తమన్నా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెల్సిందే. ఇప్పటికే ఆమె షూట్ లో పాల్గొని ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. తాజాగా గుర్తుందా శీతాకాలం సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా తమన్నా మాట్లాడుతూ తాను చిరంజీవి గారితో భోళా శంకర్ సినిమా ను చేస్తున్నాను. ఇప్పటి వరకు ఆ సినిమా షూట్ లో పాల్గొనలేదు. వచ్చే నెల నుండి షూటింగ్ లో జాయిన్ అవ్వబోతున్నట్లుగా పేర్కొంది. ఇప్పటి వరకు భోళా శంకర్ సినిమా షూటింగ్ లో తమన్నా జాయిన్ అవ్వలేదు అంటూ ఆమె పాత్ర చాలా తక్కువ నిడివి ఉంటుందని.. పాటలకు మరి కొన్ని సన్నివేశాల వరకే పరిమితం అవుతుందనే టాక్ వినిపిస్తుంది. మిల్కీ బ్యూటీ మొత్తంగా రెండు నుండి మూడు వారాలు అయినా భోళా శంకర్ షూట్ లో పాల్గొంటుందో లేదో చూడాలి. ఇక ఈ సినిమాలో చిరంజీవి సోదరి పాత్రలో కీర్తి సురేష్ నటిస్తున్న విషయం తెల్సిందే. ఆమె అయినా షూటింగ్ లో పాల్గొందో లేదా తమన్నా మాదిరిగానే తాను కూడా వచ్చే నెల నుండి షూటింగ్ లో పాల్గొనబో తున్నట్లుగా చెప్పబోతుందో అంటూ సోషల్ మీడియాలో కొందరు కామెంట్స్ చేస్తున్నారు.

## సమంత 'ఊ అంటావా మావ' ను బీట్ చేసిన 'కచ్చా బాదం'..!



2022 సంవత్సరం ముగింపు దశకు చేరుకోవడంతో ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం యూట్యూబ్ ఎప్పటిలాగే ఆల్ టైమ్ బెస్ట్ సాంగ్స్ లిస్టును తాజాగా ప్రకటించింది. 2022 'ఏ ఇయర్ ఆన్ యూట్యూబ్' వార్షిక భారతీయ జాబితాలో వీడియో స్ట్రీమింగ్ సైట్లో బాగా పాపులరైన 10 ఉత్తమ మ్యూజిక్ వీడియోల లిస్టును వెల్లడించింది. ఈ జాబితాలో అల్లు అర్జున్ రీ సెంట్ బ్లాక్ బస్టర్ మూవీలోని పలు పాటలు చోటు సంపాదించుకోవడం విశేషం. ఈ జాబితాలో 'పుష్ప'లోని 'శ్రీవల్లి' పాట అత్యధిక వ్యూస్ తో తొలి స్థానంలో నిలవడం విశేషం. అలాగే ఇదే సినిమాలోని 'సామీ.. సామీ'.. 'ఊ అంటవా మావ.. ఊఊ అంటవా మావ' పాటలు సైతం చోటు సంపాదించుకున్నాయి. 'పుష్ప'లో సమంత చేసిన ఐటమ్ సాంగ్ కు సినిమాకు హైలెట్ గా నిలిచింది. సమంత నటించిన తొలి ఐటమ్ సాంగ్ కావడంతో ఈ పాటపై తొలి నుంచి అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. అందుకు తగ్గట్టుగానే ఆ పాట సెన్సేషనల్ సృష్టించింది. ఈ పాట సమంత బోల్డ్ గా నటించి కుర్రకారును కట్టిపడేసింది. ఈ సాంగ్ యూట్యూబ్ లో విడుదలైనప్పటి నుంచి తెగ ట్రెండింగ్ అవుతూ వచ్చింది. యూట్యూబ్ ట్రెండ్-2022 జాబితాలోని టాప్ 10 సాంగ్స్ లోనూ 'ఊ అంటావా మావ... ఊఊ అంటవా మావ' చోటు సంపాదించుకుంది. ఈ పాట హిందీ వర్షన్ లో 344 వ్యూస్ తో ఆరో స్థానంలో ఉండగా తెలుగు వర్షన్ లో ఏడో స్థానంలో నిలిచింది. అయితే సమంత స్పెషల్ సాంగ్ ను భుబన్ బద్యాకర్ కు చెందిన మ్యూజిక్ వీడియో కచ్చా బాదం బీట్ చేసింది. 'కచ్చా బాదం' పాట యూట్యూబ్ 2022 ట్రెండ్స్ లో ఏకంగా నాలుగో స్థానాన్ని దక్కించుకుంది. భుబన్ బద్యాకర్ కు చెందిన 'కచ్చా బాదం' మరోసారి మ్యాజిక్ సృష్టించింది. దేశవ్యాప్తంగా 'కచ్చా బాదం' పాపులర్ కావడంతో సమంత 'ఊఅంటవామావా.. ఊఊ అంటవామావ' పాటను బీట్ చేసింది.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com